# శ్రీరస్తు

శ్రీమద్దల్లూరగ్రహార

వర్ధమానపరిపాలకులగు

దాసుకన్నయమంత్రిమార్తాండులకుం

పుత్త్రరత్నంబగు

శ్రీరామపండితునిచేరచియింపంబడిన

# అనల్పజల్పితాకల్పకల్పవల్లి.

నాటకపత్రిక.

ప్రమాదిసంవత్సర భాద్రపదము, ఆశ్వీజము, కార్తీకము

మార్గశిరము, పుష్యము,

బందరు కేశవరాజు సమూహమువారి

స్వధర్మప్రకాశినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపంబడియె.

జనవరి ౨౦ తేది ౧౮౮౦ సం॥

ప్రస్తుతకాలమునందు సదాచార పరివర్తకులారా నేనిప్పుడు ...యు
... విన్నవించెదను సదాచారపరతంత్రపాతబుద్ధితోను
... శాస్త్రీయమని తమ బెందంబులనుదోచు
సంకరగను బుద్ధిమంతులగు వర్ణశ్రేష్ఠులంగీకరింతురని నమ్ముచున్నాను
మన శాస్త్రీయమును విడిచి విషయవిచారమే పెట్టుకొని కూర్చుండినను నిర
భ్యాసమందలి సుఖమును పోగొట్టుకొనుటయే కాక క్రమక్రమముగా సం
కరములపై బ్రాహ్మణాది వర్ణధర్మములను మరచి చెడిపోదుము. ఇతరు
లనేకులు ...దెంత బాగుగా గనపడినను ఏవరి దురాచారము వారికి నష్ట
మును గలుగజేయకమానదు.

శాస్త్రీయప్రచారములను దొంగతనము వారు భూష్పించి ఖ్యాతిజెందె
...గాని చేయించి ఖ్యాతిజెందరు.

వైదికాచారములను విమర్శించునప్పుడు వేదశాస్త్రపురాణేతిహా
సములు ప్రమాణములు గాని విషయవిచారంబు జేసుకొని మనలో మన
... పరిశోధించుటకు శక్తులము కాము.

వేదశాస్త్రపతు పాతబుద్ధియు వర్ణాశ్రమాద్యభిమానమును, కర్మ
తో సంబంధించినంతవరకు నావశ్యకములు,

మనమిప్పుడు నవీనముగా నొకసిద్ధాంత మేర్పరచుటకు గాని, అదిన
...క్షమని అవలంబించుటకు గాని సమర్థులము కాము. అయినను వర్ణా
శ్రమాద్యభిమానము గలిగి శాస్త్రీయాచారముల నవలంబించుట మహా
నుభావులగు కొందరికే గాని, అందరికిని సాధ్యము కాదు.

మన శాస్త్రములను భ్రాంతిగా విశ్వసించని యితరులు మనలనుదూ
షించిరేని, వారిది, గాకుసత్కృత్యమని మనము నిశ్చయముగా నమ్మవల
యును. అట్టివారితో నే విషయమున గాని మనకు సంబధము లేదు వారు
దూషించిన విషయమును మనము విమర్శించుటయు ననావశ్యకము

విరుద్ధధర్మములను జెప్పువారి సమ్ముఖముననే విషయము గాని మన

దిగియుండుటమన మెరిగినదే కామమునిద్రాహారములవంటిదికాదు ఆ పిల్లేమున్న కొన్నినాళ్లకే మృతిసిద్ధమైయుండుమిథునకర్మ లేకచచ్చువారినెచ్చటనుగానము ఒకటియేగతియనికాని యికమనకుకలగనేకలగదని కానినిరాశచేసుకొనినవారికి గామంబుకలగనేకలగదు ఒకటిరెండు చక్కిబూచినవారికినియిదిగాకున్న మరియొకటికలుగునని యాశపెట్టుకొనినవారికిని కామము అధికమైనియమమునకు లోబడకయుండుననుటకు సందేహములేదు ఇందుకొకదృష్టాంతముచెప్పెద,

జంత్వాహారము నిషేధముగానెంచుకొనిన బ్రాహ్మణులకు దానియందు బుద్ధిపుట్టదు సరికదా రోత గాకూడనుండును, ఇతరులగు శూద్రులకనుదినమును దానియందలి వాంఛయతిశయించుచునేయుండును.

ఇంతమేల తగులుకొని పోయినవారిలోను గృహంబులనుండి చాటున వ్యభచరించెడివారిలోను సభర్తృకలసంఖ్యయేఅధికముగానుండునని మనముగట్టిగా చెప్పవచ్చును,

ఇంతకును గామముగదా వ్యభిచారమునకు గారణమనిచెప్పుచున్నారు తలలుబోడి చేసుకొని ఒంటిపూటదిని వట్టినేలబండికొనుచు ముతకబట్టగట్టి వ్రతాములచే గృశించి యలంకారము లెవ్వియు లేకనుండువారి కామము సర్వదా యీకర్మములేలేక యొకముబోయిన మరియొకనిం గట్టుకొనవచ్చునను బుద్ధిగలవారి కామముకంటె నెక్కువగానుండుననుట యెంత యాశ్చర్యము.—

మారుమన్నముగల గొల్లగవల యాంధ్ర దాంధ్రలోనేమి యితరదేశీయులలోనేమి వ్యభిచారము మిక్కిలిగాగలిగి యున్నట్లేమనముసర్వదా వినుచున్నాము.

కామమును సర్వాత్మనా సంభోగము లేకనేయడంచుకొనుట మనుజులకు సాధ్యమనుటకును అదియోగ్యతరమనుటకును ప్రసిద్ధులగు వోభిల్లుద్వారగారే, గొప్పసాక్షిగానున్నారు.

కాన్నునవ్యభిచారముకూడదని చెప్పవలసినపనికి విధవలకు వివాహములుచేయవలసినదన్ని చెప్పుటసరికాదు,

౩ వర్ణాశ్రమాది తారతమ్యములుగల మనమతములో ఇహలోక సుఖమునుబట్టి దయవిచారించుటకంటె పిచ్చివేరేలేదు.

అట్లువిచారించితిమేని అయ్యో మాలమాదిగ వాండ్రదురవస్థలు చారింపశక్యమా మనదరికయినవాండ్రిం జేరనివ్వమే వాండ్రవాండ్రకునియతములగుకొన్ని నీచవృత్తులు దప్పమరియేపని గానిచేయనివ్వమే వాండ్రనుపశువులకంటెనీచముగాజూచుచున్నామే అట్లుదయ విచారించితిమేని కులభేదములనుబ్రహ్మచర్యవన్యాసాద్యాశ్రమములను మానుకొనవలసి వచ్చును.

కావునఆయా శాస్త్రనియమంబులకు లోబడిదయగలిగి యుండవలయు.

ఇహలోక సుఖముకంటె బరలోకసుఖముగొప్పదని మనమునమ్ముచున్నాము కానపరలోక సుఖప్రాప్తికి హేతువయిన విధవలశీలమును ఇహలోకనీచభోగమందు తలంపుపెట్టి చెడగొట్టినందున మనము నిర్దయులమగుదుముగాని సదయులము కాము.

౪ మనము వేదశాస్త్రములనే చూచుచున్నాముగాని భగవంతుని యుద్దేశమిట్టిదని యెరుగజాలము సుఖమనుభవించుటకు ఉద్దేశించిఅందరిని భగవంతుడుసృజించినాడనుటకు ప్రమాణమేలేదు స్వర్గము నరకముపుణ్యముపాపము ఉత్తమపురుషులు దుర్జనులు భాగ్యవంతులు దరిద్రులుసుఖదుఃఖములు ఇందుగొందరియొక్కజననమే భగవంతుని యుద్దేశమా యేమి.

మనుష్యులదుర్గతి తలంచుకొనినప్పుడు పగవారికయిన మనసుద్రవించుకొని పోదాయందురు.

పాపిపెండ్లాము పాలకాలములోనుండి వచ్చుచుండగా దేవునకుగానిబ్రాహ్మణునకుగాని మనవారికందరికి గాని యప్పటివరకుతుదకుగాని యట్లురదేవయిగా ఈదుర్వివాహములు [illegible]గునేమోనని మనసులుదవికొని తోచుచున్నవే అందులక్షకారణము.

ఒకవేళ వాండ్రదుఃఖముజూచిన మనసుపెరపెరలాడదా యెందుకా యిటా పెరపెర తండ్రి తల్లి అన్న తమ్ములు బంధువులు గతిగా

ము విమర్శింపంబూనుకుంటిమా "విధవకుమ్రొక్కగా నన్నుబోలిబ తుకుమన్నట్లుచెప్పుదురు".

దేశముయొక్కయు వర్ణములయొక్కయు క్షేమలాభములనువిచా రించువారందరు వేదశాస్త్రాదులను గట్టిగానమ్మియుండవలయును.

"కూడుగలిగినదిగదా కులమేలననక" శాస్త్రసిద్ధాంతప్రకారము గా దాముప్రవర్తించుచు నర్హులగువారింబ్రవర్తింప జే వలయు.

ఒకడు తాను కులభ్రష్టుండైయితరులట్లు బ్రవర్తింపజే. యఁబూను కొనుట "తాఁజెడినకోతి వనమెల్లంజెరిచినట్లగు"

విషయవిచారమునునమ్మి యాముష్మికప్రయోజనమును జెందుదుమ నుట "కుక్కతోకనుబట్టుకొని గోదావరినియీదబూనుటయేయగు"

ఏదేశమునను, ఏకాలమునను, పెద్దలెవ్వరునంగీకరింపనియొకపని. ధర్మము ధర్మమనిచెప్పంబూనుకొనుట తనపిచ్చతన కానందంబని న ట్లేకదా.

నేనిప్పుడు వ్రాయంబూనుకొనిన కులస్త్రీపునర్వివాహ నిషేధవి షయము విశేష విచారమువలన గాని తెలియక పోవు నంతటిది కాదు.

హిమవంతము మొదలుకొని సేతువువరకుగల దేశమంతటను భూమిపుట్టినది మొదలు మనకాలమువరకు వేదశాస్త్రములను నమ్మిన కులశ్రేష్ఠులందరికిని చక్కగా దెలిసియున్నయదియే.

ఇంతియకాక బహుశతాబ్దములకిందట కృష్ణదేవరాయలవారి కాలమున పండితమండలాగ్రగణ్యులుగా నుండి నేటివరకును బం డితులందరచే నీశ్వరావతారమని పేర్కొనంబడిన యప్పయదీక్షితు లవారు తనకుమారికకు సంభవించిన యాపత్తునకు దుఃఖించి యి ప్పటికి బూర్వమందే స్త్రీలకు పునర్వివాహ నిషేధము బలము గాబట్టుచున్నందున ఏవిధమునకైన పునర్వివాహముశిద్ధాంతీకరింప మనితలంచి తనపాండిత్యప్రకర్షవలన గొందరినోడించియు దుదకఛీ యిదిసర్వథానిషిద్ధమనితనకుమిగుల దుఃఖకరమయినప్పటికి నిగూఢరి విధవాత్వమును సహించేనేగాని పునర్వివాహము చేయలేదని ౧

ప్రతిమనవారందరు చెప్పుకొనుచునేయున్నారు-

ఇటీవలకొందరు వర్ణధర్మములు సెరువదలచి స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమనియు నది యాచరింపదగుననియు నింగ్లీషుభాషలో గ్రంథములు రచించి దొరతనమువారిని ప్రేరేపించిరి గానితో డనే విఫలమనోరథులైరి.

కలస్త్రీపునర్వివాహములను జేయుటవలన గలిగెడునష్టములను గాని చేయకుండుటవలన గలిగెడులాభములనుగానిచూపుటకుయుక్తి కంటె శాస్త్రములనుబలముగాబుద్ధ్యకొనవలయును.

అట్టియుక్తులను జెప్పుటకుగానిశాస్త్రమునువివరించుటకుగాని నాకువిశేష సామర్థ్యములేకున్ననుకులభ్రష్టులు కాదలంచుకొనువారిదు రవస్థను జూడలేక యుక్తైర్యమునువిడిచి శాస్త్రమార్గము ననుసరించి కొంచెము ప్రసంగింప సాహసించుచున్నాడను.

జగదీశ్వరుండుధర్మపక్షావలంబియగుటయెల్లవారు నొప్పుకొనక తప్పదు.

౧ నియమంబులచే గామంబున డంపవలయు అదిఅభ్యాసమువలన సాధ్యమేకాని అసాధ్యముకాదు నియమాభ్యాసము లేనివారలు నూరుగురను ఏకకాలమునకట్టుకొనినను గామోపశాంతిగానేరదు నియమము విడనాడినవారలకొందరుపక్రింద్రతోగూడియుగామోపశాంతిలేకనేయున్నారుఇంద్రియనిగ్రహము చేసినసన్యాసులెన్ని దేశములలోలేరునైష్ఠికబ్రహ్మచారులెందరుండెదువారుకారుకామోత్పత్తి కాలంబుమొదలు అనేకసంవత్సరములు దుష్ప్రవర్తనలేక నియమంబున వర్తించువారెంద రెన్ని దేశములలోలేరు భర్తలుదేశాంతరగతులయ్యు షండులయ్యు దీర్ఘరోగులయ్యు కులభ్రష్టులయ్యునుండినవారిభార్యలలో అనేకకొంతము దుష్ప్రవర్తనలేక యుండువారినెందరిఁజూచుచున్నాముగాము విధవలలో నియమంబుగల వారలెందరులేరుజో డుగూడక కట్టుబడియున్నయేనుగులెన్ని లేవు గుఱ్ఱములెన్ని లేవు పక్షులెన్ని లేవు కామము మనుష్య పశుపక్ష్యాదులకు సమానమేఅవియున్నియు జచ్చిపోలేదు సరికదా సంసర్గములేసందున శరీరదార్ఢ్యముగ

...ము సంశోభములుగా నుండు గనుక మనవారందరము ఒక్కసారి
...భూపట్టణముల యొక్క యావజ్జనసంఖ్యనే తెలిసికొనగా
...గనుక యనేకులు జనసంఖ్య తెలుసుకొనుట కేమి వీలుపడ్డ
ఇట్లు స్త్రీ పురుషుల జననము సమానసంఖ్యాకమని యొప్పుకొనిన
స్త్రీ... పుంసల కంటె బహుతర మరణము లెక్కువ యనుట నిశ్చయము

స్త్రీలు ... ఘోషలు గృహములలోనుండి సర్వదా రక్షింపబడు
చేయుచుండురు ఎండదెబ్బ తగులుదు వడగొట్టియు, వానందిరుగుదు బిడు
...పడియు, అడవులందిరుగుదు మృగంబులచే కొట్టబడియు, లౌకికంబు
...కలహంబులలో దెబ్బలు దగిలియు, నీటంబోవుచు మునిగియు,
...సంబులనుండి పృథ్వ్యగ్ని వాత దుష్టాన్న ప్రదేశములనుండి పడియు
...ములలో గాయపుండి యుద్ధంబు సేసియు, పురుషులెందరు, అకా
ల మరణంబు నొందుచున్నారో మనమాలోచింప వలసినది యేమైయు
న్నది.

మరి యకాల మరణములు వృద్ధి జేయుండగలదుకొనినవారికి దాని విషయ
మై మనమాలోచించి చెప్పవలసిన దెంతమాత్రమును లేదు.

మన పెద్దలును మనశాస్త్రములును, విధవలకు వివాహములు లే
కుండనే చేసిరి గాని చెడిపోవుడని, యరితీయుమని గాని శిశువుల
చంపుమని గాని విధించియుండలేదే.

ఒకానొక దుశ్చరిత్రనగల విధవకు పురుషసాంగత్యము వలన గ
ర్భమాయెనేని దానికి జాతిమాత్రమే పోవునని తెలిసియుండగా మందు
లుతినుటకు గాని తానుచచ్చుటకు గాని శిశువుం జంపుటకు గాని యా
వశ్యకమే లేదు ఆచెడిపె ప్రాణముకంటె జాతియెక్కువగా దలంచుచు
ని అవనులు చేసినంతమాత్రము చేత దానికి స్వర్గము కలుగునా. వై
కుంఠము కలుగునా, నలుగురు వినినంతో సిగ్గు రా ప్రాణము బోగొట్టుకొ
నినదానికంటె జాతినుండి వెలువడుట యెక్కువ కష్టమా జాతిభ్రంశమా
తముగ నెఱిగి యీ కృత్యములు చెడిపెలు సేయుచున్నారనుట కవకా
శము లేదు.

నిలిచితి వ్యభిచార మెట్లు చేయుచున్నారో యట్లే యీ దుష్కృత్య

బును చేయుచున్నారని నమ్మవలయును.

దొంగతనము, అంతుతనము, నరహత్య అసత్యవాదము, మొదల
నేరములే కారణము వలనలోకములోన విచ్ఛిన్నముగా నెల్లప్రభు
ములయందును జరుగుచున్నవో అటువంటికారణములేకిసువావనా
లకను గలిగియుండును గానిమరియొకటికాదు.

నరేకాని ఒకవేళ ఒకానొకతెనుమగడు దేశాంతరముపోయి రెం
డూడు సంవత్సరముల వరకు రాకుండెనేని తనుమధ్యకాలమున
పురుష సంసర్గము వలనగర్భిణియగునని తలంతము అప్పుడు అది
పునర్వివాహమైనా చేసుకొనవలయును లేదాకలమైనా పోగొట్టు
నవలయును మగడు బ్రతికియుండి వృత్తాంతము తెలియుచుండగా
దను ఇతరునివివాహము చేసుకొనవచ్చునని శాస్త్రముననపార్థ
ము చేసినసిద్ధాంతకర్తలైనా యొప్పికొనరు అట్టి సమయమునమందు
ప్రమాణముదిని తానుజన్మటోపువును జంపుటకన్నా మించినవారులము
[illegible] ఉండిదాయని యాలోచించవలయును కులమును
గొట్టుకొనుటయే మంచిదని తేలకతప్పదు గావున విచారించగా
హానసాదులకు గారణము విధవలకు వివాహము లేకుండుటల్లుమన
ప్రస్తుతముయొక్క నాటికి కాగు వారి వారి అవివేకమే కారణము
[illegible] స్త్రీలకు పునర్వివాహము లేకపోవుట కన్యాశుల్కములకు కొం
[illegible] పురుషులకు తమరగాంతము వివాహములేకపోవుటకును హేతు
అని చెప్పుట సయుక్తము కాదు.

[illegible] దేశముయొక్క స్థితిని బొత్తిగా యెరుగనివారే అట్లు చెప్పవల

[illegible] దేశములో పెక్కుతరగతుల శూద్రులలో విధవా వివాహము
[illegible] చేయుచున్నవి వారిలో కన్యాశుల్కములు బొత్తిగా లేవు సరి
[illegible] డ్రులు విశేషధనమును కట్నమిచ్చుచున్నారు అనువిల [illegible]
[illegible] రుగాని యల్లుండ్రు దొరుకుట మిగులకష్టముగానున్న [illegible]
[illegible] గా [illegible] రుధనము గలగొల్ల కుడిగ బాకలివాండ్రలో
[illegible] లిద్ద్యకొని గానివివాహములు సేయుచుండనున్నారు

రు తక్కువవర్ణములలో నయితము కామయుద్రిక్తవ్యభిచారణాసక్తి రిగొన్నిలోపములు గలవారును కాచిపోయినట్టు ధిక్కారసంబంధులకై గకు ధనము వెచ్చము చేసి వివాహములు చేసుకొనుచున్నారు.

కానిసాధారణముగా అట్లుజరుగుటయే లేదు వయిగాకొందరుఅ ల్లుండ్రికే కట్నములిచ్చుచున్నారు.

బ్రాహ్మణులలోను గొందరు కోమటులలోను మాత్రము వివా ములులేని వయసువెళ్లినపురుషులు కానబడుచున్నారుగాని యితరవ ర్ణములయందు పెండ్లిగానిమగవాండ్రు కానరారు వయిగాసమర్తా డినపిమ్మటనుగూడ చాలకాలము వరకు వివాహములులేని స్త్రీలనేకులు న్నారు.

వయిరెండువర్ణములలోను వారిదరిద్రస్థితులనుజూచియు దుష్టవ ర్తనలనుజూచియు నెవ్వరునుపిల్లనిచ్చుటకు సమ్మతించనందుననే అక్క డక్కడ వేయింటికొక డట్టివాడు గానంబడుచున్నాడు.

మరియునింకొక హేతువుగలదు ఒకబోగముదానినైనను ఒకచెడ్డ పెన్నైనను మరిగి ఒకానొకడు బుద్ధిపూర్వకముగా వివాహముమానుకొ నుచున్నాడు.

ఇంతియకాక స్త్రీలకనేక వివాహములు నిరాతంకముగా గలిగి యున్న కొన్నియుత్తరదేశములలో స్త్రీలను వెలకొలది సొమ్ముబోసి కొనునాచారమున్నదని మనచెవులతో వినుటలేదా అచ్చటరండలుదొ రకనందుననా యేమి.

౧౦ విధవలనుజూచి సభర్తృకలు చెడుచున్నారనుమాట ఎంతవి రుద్ధముగానైనను న్నది.

మిధునకర్మానుభవములేని విధవలకు మిధునకర్మానుభవముగలస భర్తృకలుగురువులుగావలయునుగాని యనుభవములేనివారు అనుభవ ముగలవారికి గురువులగుట యెచ్చటను గానము.

ఈస్త్రీపునర్వివాహములేనందున దేశమునకు గలుగులాభములెన్ని యని వక్కాణించుటకు మనుష్యమాత్రుడనైననాకుశక్యమే కాదు.

అయినను నాకిప్పటికి దోచినంతవట్టు వివరించెదను.

౧౧ మనపూర్వికులను బుద్ధిహీనులని నిందించిమనబుద్ధిమత్త్వమును మెచ్చుకొనుచు స్త్రీలకు పునర్వివాహములు సేయించి జనసంఖ్యఅతిశయించునట్లు కావింపనేర్తుమే గాని ఈమహాభూతములకు ఎక్కువసారమును గానిమరికొన్నిమహాభూతములను గాని సృజియింపనేరము. జనసంఖ్య అతిశయించిన కొలదిమహాభూతముల సారమునుభగవంతుడు హెచ్చించును నమ్మకమైనా లేశమును లేదు-

నిన్నమొన్నటి రెండు సంవత్సరముల కటువునకు ఇదివరకున్న జనులేఅన్నములేక క్షుత్పీడితులై మలమల మాడినది మనకన్నులతో చూచినదేకదా ఇక జనసంఖ్య ఎక్కువయయ్యేనని యేమిచెప్పవలయును,

మాటిమాటికి అన్యదేశముల వారిదేశమునకు వాణిజ్యాదులకొరకు వచ్చియుచ్చటనే నివసించుటచేతను ఇచ్చటివారితరదేశములకుబోవుటనిషిద్ధ గుటచేతను దేశజనులు సాధువులుగాన యుద్ధములులేకుండుటచేతను ఇదివరకేయీదేశము జనాకీర్ణమయియున్నది మనమెరిగినదే.

ఈదేశమునందు ఉత్పన్నములగుఖనిజములను గాని పంటలను గాని ఓషధులను గాని ఇతరదేశములవారెత్తుకొనిపో గామిగిలినదే మన అనుభవమునకు రాదగియున్నది.

ఎప్పటికిని ఒత్తుగానున్న పయిరునందు ఒక్కొక్కమొలకను పట్టి చూచితిమా బలహీనమయియుండును పలచగానున్నప్పుడు దుబ్బుకట్టిబలిష్టమయియుండును.

మరియు జనాకీర్ణమయియున్నచోట రోగములతిశయింపక మానవు ఇదివరకే పూర్వములేని విషూచిమొదలగు రోగములుమనదేశమున వ్యాపించియున్నవి.

జనులెచ్చట మూగియుందురో అచ్చటనే అసత్యదంభచౌర్యవ్యభిచారాదులు ఎక్కువగానుండును-

పశువులమేతకాధారముగానున్న బీటినేలలుదున్నవలసివచ్చునుగాన మేతకుబీటినేలలేక పశువులునశించి సేద్యములేకపోవును

అనవుడుగొప్ప యిండ్లుగట్టవలసివచ్చునుగాన యిండ్లుగట్టుకొనుట కుకొయ్యాలేలేకపోవును.

గనుక ద్రవ్యమునుసంపాదింప వలసియుండును యీ ఇముదస్సట కగను లేలేకపోవును.

ఇదివరకు అన్యదేశములవారిచేత నాశ్రయింపబడుచున్న యీదేశ ము ఇతరదేశముల నాశ్రయింపవలసివచ్చును.

కాబట్టి దేశమింతకంటె జనాక్షీణమగుటకు సేయుయత్నము మన కెంతనష్టకారియగునో బుద్ధిమంతులు విచారించుడీ.

౧౧ బీజంబులూడ్చి ముక్కుత్రాళ్లుగట్టి వృషభంబులను పిత్తుడివి చియ గాడిపిడాడీలుగట్టి గుర్రంబులును, ఆలానమునబంధించి అం కుశమునకు దెచ్చిన యేనుగులను కొన్ని కార్యములకు మనకు ఎట్లావశ కములైయున్నవో అట్లే కామంబులడంచికొని కనిపెంచుటలులేనిస్త్రీ లును కొన్ని గృహకృత్యంబులకు మనకు గావలసియున్నాగనుటనిక్కము

వేయువగపాలు యున్నను విధవతోబుట్టువునకుసమానము గాదనుపూ ర్వోక్తినిక్కమే.

విధవలవలన ఈదేశమువారు పొందుచున్నయుపకారములను నే నువేరేచెప్పవలయునా వారివారిమనస్సులకే చక్కగాదెలిసియున్న యదియే.

౧౨ స్త్రీలుస్వభావముగా అబలలయినను కామమునడచికనిపెంచు టలులేనివితంతువులలో నెందరుపురుషులకంటెగాఢ నెక్కువ బలము గలిగియున్నారో మనముచూచుటలేదా.

౧౩ ఎన్నికాపురములకు విధవలు నిర్వాహకురాండ్రైయున్నా రో మనముంగనుసువాసినులు మాత్రమేకలకొన్నియిండ్లలోవిధవల యక్కఱయెంతగానుండుచున్నదో చూడుండీ.

లోకములోనుండు వారందరును సువాసినులై యుండిరేని పరాధీన లైనవారిని యెవరినిపిలిచి మనఅక్కఱ తీర్చుకోగలము అట్టిఅక్కఱలం లో కొన్నిపురుషులచే సాధ్యములైనను కొన్నిస్త్రీలచేతేయవలసియు న్నవి.

జీతములిచ్చి పోషములనుబెట్టి చేయించుకొనఁజాలనివారలయనేకులున్నారు వారలకందరికి తలలు జెరి యింట్లుంబడి యున్న విధవలేగతియగుటసామాన్యముగాఁజరుగుచున్న దేకానికొత్తగాచెప్పునది కాదు

౧౭ కొన్ని దేశములలో విధవలు పొలము పాటుసయితము సేసికుటుంబములను భరించుచున్నారు.

౧౮ పురుషబంధువులులేని యనేకులకు పిండక్రియలు సేయుటకు విధవలేగతియైయున్నారు.

భాగ్యములేని యనేకులగు ముసలివాండ్రకు కుంటివాండ్రకు గుడ్డివారికి దీర్ఘరోగులకు సమీపబంధువులగు విధవలేదిక్కైయున్నారు ఏ యిరుగు పొరుగువారిని యీపనులు చేయుమనిన చేతురు.

౧౯ తమసద్వర్తనముతో గూడిన స్వప్రయాసమువలన వేలకొలది సొమ్ముపోగుచేసి, కూతుండ్రు, అల్లుండ్రు మొదలగువారి కిచ్చినవిధవలెందరులేరు తీర్థసేవలకు బ్రాహ్మణ సంతర్పణలకును వ్రతోద్యాపనములకును దేవాలయములు మొదలగుపుణ్యకార్యములకును తమసొమ్ము వెచ్చముచేసిన విధవలెందరులేరు దుర్వృత్తియందు వినియోగపరిచిన ఒకానొక విధవముండనే కొనియాడవలెనా.

కావున ఈచెప్పంబడిన హేతువులేకావు విచారించిననింకననేక హేతువులున్నవి బుద్ధిమంతులై తెలిసికొనఁ నేర్చువారికి ఇవియేచాలును లేదా యికనేనుకోటి హేతువులు చెప్పినను వారిమనసునకెక్కనేయెక్కవు.

ఒకవిషయమందైనను మనపూర్వులకంటె మనమెక్కువబుద్ధిమంతులము కాము.

కొన్ని సంగతులనుబట్టి చూడగా ఈవిధవావివాహములు సేయయత్నించువారలకు వేదశాస్త్రములయందంతగా ప్రామాణ్యబుద్ధి లేనట్లు తోచుచున్నది.

అయినను వేదశాస్త్రపురాణాదులయందు విశ్వాసము గలవారికి ప్రతిపక్షులు సెప్పునది నిజమేమోననెడు భ్రాంతికలుగవచ్చునుగాన అట్టి భ్రాంతినివారణము సేయుటకై స్త్రీపునర్వివాహమును నిషేధించెడు

కాబట్టి మనకు వేదశాస్త్రపురాణములుమాదును ప్రమాణ
ములైయున్నవనుటనిశ్చయము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ

రాజమహేంద్రవరమునుండి వచ్చిన వివేకవర్ధనియను పత్రికయందును
వశాస్త్ర సువిద్యాదనియు అశాస్త్రీయములగుందు గొప్పిటబూతుకూ
తలున్నవనియు అవివదివినవారు చెడిపోదు నియు వ్యర్థముగా దేవాం
యములు మొదలగువాటికి మనవారు అర్థవ్యయము జేయుటమంచిదికా
దనియు విధవామదన వదనకండూతి నివారణార్థమై వెచ్చముసేయుట
సౌభాగ్యతనమనియు మనపెద్దలు వ్రాసినగ్రంథములయందున్నవి తెలి
సి తెలియనికూతలనియు నేమేమో వ్రాసియున్నారు.

ఈసంగతులన్నియుగాదగా స్త్రీపునర్వివాహనిర్వాహకులకును
నవేదశాస్త్రములయందు అంతగానమ్మకమున్నట్లులేదు.

అయినను వేదశాస్త్రపురాణములు ప్రమాణములని నమ్మియున్న
వారికైనను ప్రతిపత్తులు చెప్పుచదివికేమేమోనని భ్రాంతికలుగవ
చ్చునుగాన ఆభ్రాంతిని నివారించుకొనుట స్త్రీపునర్వివాహమును నిషే
ధించువచనములను ముందుగనపరిచి అటుమీదట ప్రతిపత్తులవిధా
యకశాస్త్రమున్నదని వ్రాసినయంశములను చిన్నబుద్ధికిప్పటికిదో
షమెట్టులని ఖండించుచున్నాడను.

శ్రీరస్తు

స్త్రీపునర్వివాహనిషేధమునుగూర్చి కనుపరచవలయు శాస్త్రమెట్టి
యంశములు గలదిగానుండవలయుననిన.

౧ స్త్రీలకుం బునర్వివాహము సేయరాదు. అనియు.
౨ స్త్రీలకుంబునర్వివాహముచేసినందున దోషమువచ్చును అనియు.
౩ స్త్రీలకుబునర్వివాహముచేసినందుననరకముగలుగును అనియు.
౪ స్త్రీలకుబునర్వివాహముసేయకుండుటమేలనియు
౫ స్త్రీలకుబునర్వివాహములేకున్నబుణ్యమనియు.
౬ స్త్రీలకుబునర్వివాహములేకున్నస్వర్గము వచ్చుననియు.
౭ స్త్రీలకుపునర్వివాహములుజరుగుచువచ్చి విపూర్వయుగములయం

వైనను శిష్టాచారము కాదనియు.

౮ స్త్రీపునర్వివాహము కలియుగమునందు పొత్తిగా నిషిద్ధమనియు
౯ స్త్రీపునర్వివాహము ఈయుగంబున పూర్వమెప్పుడును ఏదేశము నందును జరగలేదనియు.
౧౦ స్త్రీపునర్వివాహము ఈయుగమున పూర్వమునుండి జరగకుండుటంబట్టి ఇప్పుడాచరించుట దోషాపాదకమనియు.
౧౧ స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననియు.
౧౨ స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనియు.

ఈ పంద్రెండంశములకు వేదశాస్త్రపురాణాది ప్రమాణంబులు చూపవలయు.

మొదటిది స్త్రీపునర్వివాహముకూడదన్నందునకు.

యజుస్సు శ్రుతి ౬ కాండ — యదేకస్మిన్ యూపే ద్వేరశనే పరివ్యయతి తస్మాదేకో ద్వేజాయే విందతే యన్నైకాం రశనాం ద్వయోర్యూపయోః పరివ్యయతి తస్మాన్నైకా ద్వౌపతీ విందతే

దీనికి అర్థము ఏకారణమువలన ఒకయూపస్తంభమునకు రెండురశనలు కట్టవచ్చునో ఆకారణమువలన ఒకపురుషుడిద్దరుభార్యలను పొందవచ్చును ఏకారణమువలన ఒకరశనను రెండు యూపములు కూడవో ఆకారణమువలన ఒకస్త్రీ యిద్దరుపతులను పొందరాదు దీనితాత్పర్యము చక్కగాగ్రహించినయెడల స్త్రీలకుపునర్వివాహము కూడదని స్పష్టమగుచున్నది.

ఋగ్వేదబ్రాహ్మణము. శ్రుతి — తస్మాదేకస్య బహ్వ్యో జాయా భవంతి నైకస్యై బహవస్సహపతయః

దీనిఅర్థముఒకనికనేకభార్యలు గల్గుదురుఒకస్త్రీకనేక పతులుగలుగరు ఇది బుద్ధిమంతులు విచారించిరేని స్త్రీపునర్వివాహము కూడదని తెల్లడియగుచున్నది.

మనుస్మృతి ౯ అధ్యాయము ౬౫ శ్లోకము. — నోద్వాహికేషుమంత్రేషు । నియోగఃకీర్త్యతేక్వచిత్ । నవివాహవిధావుక్తం । విధవావేదనంపునః ॥

స్వసిద్ధాంతమును తెరపుకొనుటకై శాస్త్రమును పొందుగ పరిచి ప్రతివ తులు స్త్రీపునర్వివాహము విషయమై చేసినసిద్ధాంతమును నాబుద్ధికి స్ఫటికిదోచినంత మట్టునకు ఖండించుచున్నాడను.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

వేదమును శాస్త్రమును పురాణమును ప్రమాణములుగాగొని ఒకయం శము మంచిదా చెడ్డదాయని మనము విచారింప వలయును.

ఈశ్వరోక్తముగాన వేదము ప్రమాణమైనను శాస్త్రములు పౌరుషేయ ములుగదా యెట్లు ప్రమాణములు గావచ్చునని న శాస్త్రములను చేసిన ఋషులు వేదమునందే కొనియాడబడియున్నారు గాన శాస్త్రము లును ప్రమాణములే.

శాస్త్రములను చేసిన ఋషులు వేదమునందు కొనియాడబడియు న్నారనుటందుకు ప్రమాణములు.

యజుస్సంహిత - శ్రుతి - యద్వైకించ మనురవదత్తద్భేషజమ్.

ఇందు మనువు వర్ణింపంబడియున్నాడు.

ఆరుణములు ॥శ్రుతి॥ సహోవాచ వ్యాసః పారాశర్యః.

ఇందు వ్యాసుండు గొనియాడంబడియున్నాడు.

శ్రుతి — కౌశికాయనిర్ఘృత కౌశికాద్ఘృతకౌశికః పారాశర్యాయణా త్పారాశర్యాయణః॥ పారాశర్యా త్పారాశర్యజాతూక ర్ణ్యాత్.

ఇందు కౌశికుడు మొదలగువారు వర్ణింపబడియున్నారు.

యజుస్సంహిత॥శ్రు॥ ఋషయోవా ఇంద్రం ప్రత్యక్షం నాపశ్యన్ తం వసిష్ఠః ప్రత్యక్షమపశ్యత్.

ఇందు వసిష్ఠుడెన్నబడియున్నాడు.

యజుస్సంహిత॥శ్రు॥ అత్రిరదదాదౌర్వాయ ప్రజాంపుత్రకామాయ.

ఇందు అత్రిమొదలగువారు చెప్పబడియున్నారు.

శ్రుతి॥ అథహయాజ్ఞవల్క్యస్య ద్వేభార్యే బభూవతుః॥

ఇందు యాజ్ఞవల్క్యుడు పేర్కొనంబడియున్నాడు.

ఇతి స్మృతులు ప్రమాణములైన గాథాఖ్యాయికాపురాణములెట్లు ప్రమాణములగుననిన.

మూడు హేతువులచేత పురాణములును ప్రమాణములని చెప్పవలసియున్నది.

౧ పురాణములు చెప్పిన వ్యాసుడు వేదవర్ణితుడగుటచేత.

౨ శాస్త్రములందు పురాణములను గ్రహించదగునని చెప్పుటచేత.

౩ వేదశాస్త్రవ్యాఖ్యాతలగు మహాపురుషులు పురాణములను ప్రమాణములుగా పుచ్చుకొనుటచేత.

పురాణములను చెప్పిన వ్యాసుడు వేదవర్ణితుడయియుండుటకు.
యజుస్సు ఆరణ్యములు ॥ శ్రు॥ సహోవాచ వ్యాసః పారాశర్యః.
ఇందు వ్యాసులవారు వర్ణింపబడియున్నారు.

శాస్త్రములందు పురాణములను గ్రహించవలసినదని చెప్పియున్నందుకు

| | |
|---|---|
| కణ్వస్మృతి॥ వైదికకర్మనిర్ణయమునందు | స్మృత్యుక్తం బాధమానోఽపి శ్రౌతం పురాణోక్త మపి ధావానసమాచరేద్విధానేనథ క్తి శ్రద్ధావా |

రస్సరం ఇందు పురాణోక్తమును గ్రహించవలసినదని చెప్పియున్నది.

వేదశాస్త్రవ్యాఖ్యాతలగు మహాపురుషులు పురాణములను ప్రమాణములుగా పుచ్చుకొన్నందుకు.

కృష్ణయజుర్వేదభాష్యము— భారతశ్లోకము— స్త్రీశూద్రద్విజబంధూనామ్। త్రయీనశ్రుతిగోచరా। ఇతిభారతమాఖ్యానం। మునినాకృపయాకృతం॥ ఈశ్లోకమును భాష్యకారులవారు ప్రమాణముగా గ్రహించినారు ఇదిగాక మరికొన్ని శ్లోకములును గలవు.

పరాశర స్మృతివ్యాఖ్యానమున మాధవాచార్యులు

ఆదిత్యపురాణము॥ శ్లో॥ ఊఢాయాః పునరుద్వాహం జ్యేష్ఠాంశం
గోవధంతథా। కలౌపంచనకుర్వీత భ్రా
తృజాయాంకమండలుం॥

ఈశ్లోకము మాత్రమేకాక అనేకపురాణోక్త శ్లోకములను ప్రమాణములుగా పుచ్చుకొనియున్నారు.

తా । జీవనం సఫలం తస్యాః । యావరం సభజేత్పతిం ।

ఇందు ఎవ్వతె పెనిమిటి పోయిన పిమ్మట బ్రతికియుండి మరల పెండ్లి చేసికొనకయుందునో దాని బ్రతుకు పుణ్యయుక్తమయిన బ్రతుకని చెప్పబడియున్నది. గాన ఇందువలన స్త్రీ పునర్వివాహము చేసికొనకుండినా పుణ్యముగలుగుననుట నిశ్చయము.

అరవది స్త్రీ పునర్వివాహము చేసికొనకపోయినా స్వర్గముగలుగునని యందునకు

పరాశరస్మృతి — మృతే భర్తరి యా నారీ । బ్రహ్మచర్యే వ్యవస్థితా । సా మృతా లభతే స్వర్గం యథా తే బ్రహ్మచారిణః ।

ఇందు పెనిమిటిపోయిన పిమ్మట స్త్రీ బ్రహ్మచర్యము చేసినా బ్రహ్మచారులకు గలుగు స్వర్గము గలుగునని చెప్పబడియున్నది గాన స్త్రీలకుం బునర్వివాహము లేకుండినందున స్వర్గము గలుగునని యిందువలన స్పష్టముగా తెలియుచున్నది.

వ్యాఘ్రపాదస్మృతి. — న మ్రియేత సమం భర్త్రా । బ్రాహ్మణీ శోకమోహితా । ప్రవ్రజ్యాగతిమాప్నోతి । మరణాదాత్మఘాతినీ ।

ఇందు సహగమనము కంటెను గూడ బ్రహ్మచర్యము మంచిదనియు అందువలన సన్న్యాసులకు వచ్చు స్వర్గము వచ్చుననియుం జెప్పబడియున్నది. కాన స్త్రీలకు పునర్వివాహము లేకుండెనా స్వర్గము వచ్చుననుట స్పష్టము.

ఏడవది స్త్రీ పునర్వివాహములు జరుగుచు వచ్చిన పూర్వయుగములయందయినను అది సదాచారము కాదనియందునకు.

బృహస్పతి — ఉక్త్వా నియోగో మునినా । నిషిద్ధస్స్వయమేవతు । యుగక్రమాదశక్యోయం । కర్తుమన్యైర్విధానతః । తపోజ్ఞాన సమాయుక్తాః । కృతే త్రేతాయుగే నరాః । ద్వాపరే చ కలౌ నౄణాం । శక్తిహానిర్హి నిర్మితా ।

ఇందు కృతత్రేతా యుగములయందు తపోజ్ఞానసంపన్నులయిన వారు విధవలం బెండ్లియాడ సమర్థులైరనియు అది స్వతః నిషిద్ధమనియు ఈ యుగములయందు అట్లు జరిగింపజాలరనియు చెప్పబడియున్నది కానది

వలన పూర్వయుగములయందైనను ఇది సదాచారము కాదని తెలియు
మన్నది

మనుస్మృతి.—నోద్వాహికేషు మంత్రేషు । నియోగః కీర్త్యతే క్వచిత్ ।
న వివాహ విధావుక్తం విధవా వేదనం పునః ॥
అయం ద్విజైర్హి విద్వద్భిః । పశుధర్మో విగర్హితః । మనుష్యాణామపి
ప్రోక్తో । వేనే రాజ్యం ప్రశాసతి ॥

ఇందు విధవా వేదనము వైవాహిక మంత్రములయందు గానరాదనియు వివాహవిధులయందును చెప్పబడియుండలేదనియు అది పశుధర్మమని యు దుష్టుడగు వేనుని ప్రభుత్వమందు జరిగినదనియు చెప్పబడియున్నది కావున కృతయుగమునందైనను విధవా వేదనము సదాచారము కాదని తెలి యుచున్నది.

మనుస్మృతి యందు సాధారణముగా చాలామట్టునకు కృతయుగ ధర్మములనే వివరింపబడుచుండును ఇందుకు కృతే తు మానవా ధర్మాః అనుటయే ప్రమాణము కాబట్టి అట్టి మనుస్మృతి యందే విధవా వేదనమును మిక్కిలి నిందించియు జరుగుచున్న దానిని వదిలి వేయలేక యథావిధిగాని యుక్తురాలయిన విధవ జ్ఞాతివలన నొక పుత్రుని మాత్రము బడయవచ్చుననియు యథేష్టముగా కామము చేత నియమము విడిచి ప్రవర్తింపరాదనియు స్పష్టముగా చెప్పబడి యున్నది కావున కృతాదియుగములయందును విధవా వేదనము సదాచారము కాదనుట నిశ్చయము.

ఎనిమిదవది స్త్రీపునర్వివాహము కలియుగమునందు బొత్తిగా నిషిద్ధ మనినందుకు

క్రతుస్మృతి.—దేవరాచ్చ సుతోత్పత్తిః । దత్తా కన్యా న దీయతే । న యజ్ఞే గోవధః కార్యః కలౌ న చ కమండలుః ॥

ఇందు కలియుగమునందు ఈబడిన కన్య తిరుగా యీయబడదని చెప్ప బడియున్నది కావున కలియుగమునందు స్త్రీపునర్వివాహము బొత్తిగా నిషిద్ధమని తేటపడుచున్నది.

ధర్మజ్ఞసమయము.—విధవాయాం ప్రజోత్పత్తౌ దేవరస్య నియోజనం

మను శ్లోకం — అయంద్విజైర్హి విద్వద్భిః పశుధర్మో విగర్హితః। మనుష్యాణామపి ప్రోక్తో వేనే రాజ్యం ప్రశాసతి॥

విధవావేదనము వైవాహిక మంత్రములయందు గానరాదనియు, వివాహవిధులయందును చెప్పంబడియుండలేదనియు, పశుధర్మము అనియు దుష్టుడగు వేనుని ప్రభుత్వమందు గలిగినదనియుం జెప్పబడియున్నది. విధవను జ్ఞాతికి నియోగించుట కూడను నిషిద్ధమని మనువుచే తృప్తమయినట్టు మతము గ్రహించ వలసియుండగా విధవలకు స్వేచ్ఛను వివాహములు చేసికొనుటకూడదని వేరే చెప్పవలయునా?

దీనివ్యాఖ్యానమునందు స్త్రీణామేకపతిత్వధర్మ మనాదిసిద్ధం। అనియు । నచవివాహ విధాయకశాస్త్రే అన్యేనపుంసా సహపునర్వివాహ ఉక్తః అనియు గనుపడుచుండుటచే. అట్టిదికూడదనుట స్పష్టము. రెండవది స్త్రీలకుం బునర్వివాహము చేసినందున దోషము వచ్చుననినందునకు.

మనుస్మృతి.— నదత్వా కస్యచిత్కన్యామ్ । పునర్దద్యాద్విచక్షణః। దత్వాపునః ప్రయచ్ఛన్హి ప్రాప్నోతి పురుషానృతమ్॥ అర్థము, ఇవ్వనికన్యను దిరుగా యివ్వవచ్చునుగాని యిచ్చినకన్యను దిరుగా నిచ్చెనేని పురుషానృతమను దోషమును పొందునని చెప్పబడియున్నది. గాన పునర్వివాహము వలన దోషము వచ్చుననుట యిందువలన స్పష్టమగుచున్నది.

కూర్మపురాణము — మద్యపో వృషలీసక్తో। వీరహా దిధిషూపతిః। అగారదాహీ కుండాశీ। సోమవిక్రయిణో ద్విజాః । పతితాః॥ ఇందు దిధిషూపతియనగా ద్వితీయవివాహస్త్రీని వివాహము చేసికొనినవాడని ప్రతిపక్షులమతమందును అర్థమగుచున్నది. అట్టిదిధిషూపతి పతితుడని చెప్పబడియున్నది. గాన స్త్రీపునర్వివాహమువలన దోషము వచ్చుననుట స్పష్టము.

కూర్మపురాణము — పరివేత్తా తథా హింస్రః। పరివిత్తిర్నిరాకృతిః। పౌనర్భవః కుసీదీచ తథా నక్షత్రదర్శకః॥ ఇందు పౌనర్భవుడనగా ద్వితీ

యవివాహస్త్రీకి పుట్టినవాడు. వాడుపతితుడని చెప్పబడియున్నది. కాన స్త్రీపునర్వివాహము వలన దోషము వచ్చుననుట స్పష్టము.

హారీతస్మృతి — అక్షతాయాం క్షతాయాంచ। జాతౌపౌనర్భవౌ మతౌ। తౌచాపినిందితౌ పాపౌ । పుత్రాభాసౌ ప్రకీర్తితౌ। అకీర్తికారకౌబంధు। జనానాందూషితౌఖలు। అతివైచ్యంగతౌ హేయౌ। ధర్మశాస్త్రవిదూషితౌ। పితృద్రోహైకజననౌ నయోగ్యౌయస్యకస్యచిత్। ఇందుద్వితీయవివాహస్త్రీకి బుట్టిన పౌనర్భవులనేవాండ్రు। నీచులు। శాస్త్రదూషితులు। ద్రోహైకజనకులు। అకీర్తికారకులు। అయోగ్యులు । నని చెప్పబడియున్నది. కానస్త్రీపునర్వివాహమువలన దోషమువచ్చుననుటస్పష్టము.

మూడవది స్త్రీపునర్వివాహమువలన నరకము వచ్చుననినందునకు.

గరుడపురాణము.— ఛేదయంత్యతివృక్షాంశ్చ । వనారామవిధ్వంసకాః। పతింత్యక్త్వాపరిత్యజ్య విధవాశీలనాశకాః। భర్తారందూషయేన్నారీ। పరమనసిధారయేత్ ।ఇత్యాద్యాశ్చాల్మలివృక్షే।ధృఢంబంధేబహుతాడనం। తాడనాత్పతితాదూతాః।క్షిపంతినరకేమతాః

ఇందు ప్రతతిస్త్రాదులనువదిలించి విధవలశీలమును బోగొట్టువారిని నరకమునందుశాల్మలివృక్షమునబంధించి క్రిందబడువరకు దెబ్బలుగొట్టి యమదూతలు ఈడ్చుకునిపోదురని చెప్పబడియున్నది కానస్త్రీపునర్వివాహము నరకమునుగలుగజేయుననుటస్పష్టము.

నాల్గవది స్త్రీలకుంబునర్వివాహములేకుండుటమేలనినందునకు

యాజ్ఞవల్క్యస్మృతి.— మృతేజీవతివాపత్యౌ । యానాన్యముపగచ్ఛతి। సేహకీర్తిమవాప్నోతి। మోదతేచోమయాసహ॥

ఇందు పెనిమిటియున్నప్పుడుగాని చనిపోయినపిమ్మటగానీ యితరపురుషునిపొందకుండెనా ఇహపరములుగలవని చెప్పియున్నదిగాన దీనివలన స్త్రీపునర్వివాహము మానెనామేలని తేటపడుచున్నది.

అయిదవది స్త్రీలకుంబునర్వివాహములేనందునం బుణ్యముగలుగువనినందునకు.

గరుడపురాణము.— ౫ ఉపకారాయ సాభర్తుర్జీవత్యేవాపతివ్రత

కనియు స్త్రీపునర్వివాహమును ఆచరించుట దోషాపాదకమని స్పష్టముగా దెలియుచున్నది

పదునొకొండవది స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననియం దురు.

మనుస్మృతి.— కానీనశ్చ సహోఢశ్చ । క్రీతః పౌనర్భవస్తథా । స్వయందత్తశ్చ శౌద్రశ్చ షడదాయాదబాంధవాః॥

ఇందు పౌనర్భవుడనగా మారుమనువు దానిబిడ్డ లేక మారుమనువు దానిమగను పిండుదాయాదములేని బంధువులని చెప్పబడి యున్నది. జాతినిర్భయున్న యెడల దాయాదమేల లేకపోవును కాబట్టి యిందువలన స్త్రీపునర్వివాహము కులభ్రంశమును జేయుననుట నిశ్చయము.

దేవలస్మృతి.— ద్వితీయేనతు యః పిత్రా । సవర్ణాయాం ప్రజాయతే । అవాపట ఇతిఖ్యాతః । శూద్రధర్మోస్యజాతితః॥

ఇందు రెండవ పెండ్లి చేసుకొనిన యాడుదానికి బుట్టినవాడు శూద్రధర్మముగలవాడని చెప్పబడియున్నది కావున స్త్రీపునర్వివాహము జాతిభ్రంశమును జేయుననుట నిశ్చయము.

కూర్మపురాణము.— కులాలచిత్రకార్యాంచ । వార్ధుషేః పతితస్యచ । పునర్భువశ్చిత్రిణశ్చ । వ్యాధితస్యచైవహి॥

ఇందు పునర్వివాహస్త్రీని వివాహము చేసికొనినవాని యన్నము తినకూడదని చెప్పబడియున్నది. కావున స్త్రీపునర్వివాహము జాతిభ్రంశమును జేయుననుట దీనివలన తేటపడుచున్నది.

పండ్రెండవది స్త్రీపునర్వివాహము వరువిధాన మేర్పడయుండలేదని యందురు. వివాహమునందు వరుడు చెప్పుచున్నాడు.

శ్రుతి.— సోమః ప్రథమో వివిదే । గంధర్వో వివిద ఉత్తరః । తృతీయో అగ్నిష్టే పతిః । తురీయస్తే మనుష్యజాః॥

ఇందు మొదట భర్తృత్వము పొందువాడు సోముడనియు, విశ్వావసుగంధర్వుడనియు తర్వాత అగ్నియనియు దుదకు మనుష్యుడనియుం జెప్పబడియున్నది.

హోమములు సోమాయ జనివిదేస్వాహా గంధర్వాయ జనివిదేస్వాహా అగ్నయే జనివిదేస్వాహా అనియున్నవిగాని చనిపోయినవానిమిటులు చెప్పబడలేదు కాబట్టి పునర్వివాహమునకు ప్రథమపతయే జనివిదేస్వాహా ద్వితీయపతయే జనివిదేస్వాహా తృతీయపతయే జనివిదేస్వాహా యనియివ్వముకొన్ని క్రొత్తగా చేర్చవలసివచ్చుచున్నది కావున స్త్రీ పునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనుట స్పష్టము. యోక్త్రముగట్టునప్పుడు వివాహకాలమునందు ఈమంత్రము చెప్పుచున్నారు.
మం॥ — ఆశాసానా సౌమనసమిత్యాహ మేధ్యామేవైనాం కేవలీం కృత్వా । ఆశిషాసమర్ధయతి అగ్నేర్గను వ్రతా భూత్వా సన్నహ్యే సుకృతాయకమిత్యాహ । ఏతద్వై పత్న్యై వ్రతోపనయనం తేనైవైనాం వ్రతముపనయతి యోక్త్రముగట్టుటయే స్త్రీలకుపనయనము.

అట్టి ఉపనయనములేని వివాహ మిదివరకు లేదు ఇక ముందు స్త్రీ పునర్వివాహములు చేసెడి యెడల రెండుమూడుసార్లు ఉపనయనము కూడదు గాన మానవలసివచ్చును కావున దీనివలన స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడి యుండలేదనుట స్పష్టము.

ప్రథమవివాహమునందు సుకన్యాం కనకసంపన్నాం । సర్వాభరణభూషితాం । అనిచదువుచున్నారు ఇకపునర్వివాహములు చేసెడి యెడల దీర్ఘవైధవ్యసంపన్నాం సర్వాభరణవర్జితాం। అనిచదువవలసివచ్చును.

కాబట్టియీ మొదలగునయనేక హేతువులవలన స్త్రీపునర్వివాహమునకు విధానమేర్పడియుండలేదనుటకు లేశమును సందేహములేదు.

ఇకను స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమని చెప్పెడివారు ఎట్టి శాస్త్రమును గనపరచవలయునో విచారింతము

౧ స్త్రీపునర్వివాహముసేయవచ్చుననియు.

౨ స్త్రీపునర్వివాహమువలన దోషములేదనియు.

౩ స్త్రీపునర్వివాహమువలన కులమునకుబాధలేదనియు.

౪ స్త్రీపునర్వివాహముకలియుగనిషిద్ధము కాదనియు,

౫ స్త్రీపునర్వివాహ మెప్పటికిని సదాచారమనియు.

బాలికాక్షతయోన్యాశ్చ । వరేణాన్యేనసంస్కృతిః । కన్యా
మసవర్ణానాం। వివాహశ్చద్విజాతిభిః

ఇత్యాది.—ఏతాని లోకగుప్త్యర్థం కలేరాదౌ మహాత్మభిః నివర్తితాని
కర్మాణివ్యవస్థాపూర్వకంబుధైః ॥

ఈశ్లోకములయందు అక్షతయోనికల పునర్వివాహము పూర్వయుగములయందున్నప్పటికిని యీయుగమునందు బొత్తిగానిషిద్ధమైనట్లు స్పష్టముగా జెప్పబడియున్నది.

అతివ్యవహారము.—ఊఢాయాఃపునరుద్వాహం । జ్యేష్ఠాంశంగోవ
ధంతదా కలౌపంచనకుర్వీత భ్రాతృజాయాం కమండలుం ॥

ఇందువివాహితకుతిరుగా వివాహము కలియుగమునందు గూడదనివక్కాణగా జెప్పబడియున్నది కాబట్టి దీనివలనస్త్రీపునర్వివాహము కలియుగంబున బొత్తిగానిషిద్ధమని తేటపడుచున్నది.

తొమ్మిదవది స్త్రీపునర్వివాహము ఈయుగముననే కాలమునందును ఏదేశమునందును జరగలేదనినందునకు.

ఈయంశమును తెలుపుటకు విశేషప్రయాసముపనిలేదు ఏలయనగా స్త్రీపునర్వివాహ మీకలియుగమునందు పూర్వమేకాలమందును ఏదేశమందును జరగకయున్నదనియు అదిబాగుగా నుండలేదనియు ఇప్పుడుతిరుగా దానిని యుద్ధరించుటమేలనియు ప్రతిపక్షులవాదమైయున్నందునను నిజముగా మనము చదువుచువచ్చిన విక్రమార్కచరిత్రము చంద్రగుప్తచరిత్రము భోజచరిత్రము ప్రతాపరుద్రచరిత్రము మూర్కంటిచరిత్రము కృష్ణరాయచరిత్రము. ఈమొదలగుపూర్వచరిత్రములవలననేమి అప్పయదీక్షితులవారికథ మొదలగు మనమువినుచున్న కొన్నికథలవలననేమి పురాణప్రభువులు వ్రాయించినకొన్ని నవీనచరిత్రగ్రంథములవలననేమి సర్వదాయీదేశమందు స్త్రీపునర్వివాహము లేనట్టేనమ్ముచున్నాముగాన స్త్రీపునర్వివాహము పూర్వకాలమందుగలదా లేదాయని విచారించవలసినప్రసక్తితోచలేదు.

పదియవది పూర్వాచారములేని పనిజరిగించుట దోషాపాదకమనినందునకు.

ఆపస్తంబస్మృతి — శాస్త్రాంశ్చన్ద్రం | తథా మాత్రం | సమయాచార మేవచ పూర్వైరాచరితం కార్యం | అన్యథా పతితో భవేత్ |

ఇందు సమయాచారమనగా పెద్దలేర్పరచిన కట్టుబాట్లను అది పూర్వికులాచరించినట్టి యాచరించవలయుగాని మరియొక విధముగా నాచరింపరాదనియు అట్లాచరించితిమా పతితులమగుదుమనియుం జెప్పబడియున్నది.

యాజ్ఞవల్క్యస్మృతి.— గణద్రవ్యం హరేద్యస్తు | సంవిదం లంఘయేచ్చ యః | సర్వస్వహరణం కృత్వా | తం రాష్ట్రాద్విప్రవాసయేత్ |

పెద్దలమేర్పాటును మీరినవాని యావద్ద్రవ్యమును రాజుహరించి వానిని దేశమునుండి వెడలగొట్టవలయునని చెప్పబడియున్నది.

మనుస్మృతి — నిగృహ్య దాపయేచ్చైనం | సమయవ్యభిచారిణం చతుస్సువర్ణాన్ షణ్ణిష్కాన్ | శతమానంచ రాజతం |

పెద్దలమేర్పాటును మీరినవానికి విధింపవలయు దండుగను గూర్చి యిందు జెప్పబడియున్నది.

స్మృత్యంతరము— అవశ్యపితురాచారం.

పెద్దలయాచారమవశ్యానుష్ఠేయమని యిందు జెప్పబడియున్నది.

గర్గస్మృతి — సర్వాగమానామాచారః | ప్రథమః పరికీర్తితః |

సమస్త శాస్త్రములకును ఆచారము మొదటిదని యిందు జెప్పబడియున్నది. (తే. గం.

శంకరాచార్యులు.— యద్యపిసిద్ధం లోకవిరుద్ధం నాదరణీయం నాచర

శాస్త్రసిద్ధమైనప్పటికిని యాచారములేని పనిని యాదరింపరాదు, ఆచరింపరాదని యిందు జెప్పబడియున్నది-

మనుస్మృతి.— యస్మిన్ దేశే య ఆచారః పారంపర్యక్రమాగతః | శ్రుతిస్మృత్యవిరోధేన సదాచారస్స ఉచ్యతే |

ఇందు ఏదేశమందు ఏ ఆచారము పారంపర్యముగా వచ్చుచున్నదో దేశమందు ఆయాచారము శ్రుతిస్మృతులకు విరోధముగా నుండదేని యది సదాచారమని చెప్పబడియున్నది.

కాబట్టి వీనివలన విచారింపగా యెన్నడును ఈ కేశవపనం బాచరింప

[illegible] పురుష పురుషసాంగత్యమే నిమిత్తముచేత నేః లేకపోవుటయే
[illegible] కాలములని చెప్పినట్టియున పెనిమిటితో కలహించిన స్త్రీకూడనూపు
నర్వివాహము చేసుకొనవచ్చునని చెప్పవలసివచ్చును వేరువేరుకాల
ములని చెప్పితిమా పురుషునకు సమకాల బహువివాహములు గ
లవనుట వివాహములేక కాలమునకు జరిగినవనియో లేక యేకము
హూర్త మందే బహుస్త్రీలతో సాంగత్యము చేయుచున్నాడనియో లే
క యేకకాల మందే యీపురుషునకు అందరును భార్యలని వ్యవహరిం
పబడుట చేతనో విచారింపగా మొదటిది కాదు ఎందువలననగా ఒక
సంవత్సరమునందు ఒకదానిని పెండ్లి జేసికొని తరువాత సంవత్సరమం
దు మరియొకదానిని పెండ్లి యాడెనేని యీయిద్దరును జీవించియున్న
ప్పటికి ఆవిసమకాలవివాహములు కాకపోవలసివచ్చును రెండవదియు
కాదు ఏలననగా ఏపురుషుడును సమముహూర్తమున నే బహుస్త్రీల
ను భోగింపనేరడు మూడవదియు కాదు ఏవరుకైన ఒకతె పోయినపి
మ్మట మరియొకదానిని వివాహము చేసికొనెనేని చనిపోయినదియు బ్రతి
కియున్నదియు ఏకకాలమందే యాపురుషుని భార్యలని వ్యవహరింపబ
డుచున్నారు ఎట్లనగా దేవదత్తుని ప్రథమభార్య ద్వితీయభార్యకంటె
గుణవంతురాలై యుండెను ఈమాటయందు తప్పేమియున్నది. ఇం
కను సూక్ష్మవిచారము చేసితిమా యీసమకాల భిన్నకాలముల నెడి
మాటలకు యేమాత్రమును ఈవివాహ విషయమునందు సంబంధమే
కానరాదు

పురుషులకు సమకాలమందే బహువివాహములు కూడుననియు స్త్రీ
లకు భిన్నకాలములయందు బహువివాహములు కూడునని ప్రతివాదులు
చెప్పినట్లు వేదములయందే యున్నదనుట. నిజమయినయెడల శాస్త్రము
లయందెక్కడనయిన యీయర్థమును చక్కగా ఋషులు పరిష్కరిం
పనే పరిష్కరింతురు. పయిగాపూర్వయుగములయందు విధవావే
దనము అనగా జ్ఞాతినిని యోగించుట కూడను పశుధర్మమని యేల చె
ప్పునను ఉదీర్ష్వనారి మొదలగు యీక్రింద వ్రాయుంబడి యెడిమం

శ్రుతము ప్రత్యక్షము (మద్యముపురుష) గానున్నందున విధిగాకపోయినను హస్తగ్రాభదిధి షువనుచనిపోయినవాని జ్ఞాతినినియోగించుటకు కొంతెమభ్యనుజ్ఞయిచ్చుచున్నందున తపోజ్ఞానసంపన్నులయి నకృతాదియుగములయందలి మహాపురుషులలో కొందరుమాత్రమే మాయాచార ముకొంతకాలమువరకవలంబించిరిగానియిప్పుడు ప్రతిపక్షులు తెలియజేయుచున్న సమకాలభిన్నకాలములనేడిస్వకపోలకల్పితయుక్తిసామర్థ్యమువలనగాదు-

ఉదీర్ష్వనార్యభి జీవలోకమితాసుమేతముప శేషఏహిహస్తగ్రాభస్య దిధిషోస్త్వమేతత్పత్యుర్జ నిత్వమభి సంబభూథ,

(౧) ఈ శ్రుతి ప్రత్యక్షము (మద్యమపురుషము) గానమంత్రముగాని విధికాదు కాబట్టియందలి యర్థమెట్లుండినను ప్రయోజనము లేదు.

(౨) ప్రతిపక్షులు చెప్పినట్లే యెల్లవిధములను పునర్వివాహము చేసికొనవచ్చునని యీశ్రుతి చెప్పినట్లయిన హస్తగ్రాభస్య యను పదమునకును పత్యుఃఅనుపదమునకును సార్థక్యముచాత్తిగా లేదు అదేమనిన దిధిషోర్జనిత్వ మభిసంబభూథ అనియుండినచాలును మరి యేమనిన హస్తగ్రాభస్య । మున్నుపెండ్లాడిన వానిసంబంధియగు న దిధిషోః దిధిషువను పేరుగల। పత్యుః । పెనిమిటికి జనిత్వం। భార్యాత్వమును ।అభిసంబభూథ । పొందుమూ । ఇట్లర్థము చేసిన మొదల చనిపోయినవానిభార్య జ్ఞాతికిని యుక్తురాలు కావచ్చునననర్థము స్పష్టమగుచున్నది.

శ్రు॥ ఇయంనారీ పతిలోకం వృణానా ని పద్యత ఉపత్వామర్త్యప్రే
తంవిశ్వంపురాణమను పాలయంతీ । తస్యైప్రజాం ద్రవిణంచే
హధేహి

ఈమంత్రమును విధికాదు పయినవ్రాసినమంత్రమును ఇదియును మృతభర్తృకను జ్ఞాతికినియోగించుట కభ్యనుజ్ఞను తెలుపుచున్నవి యేగాననిందువిషయమయి మిక్కిలివ్రాయవలసినది లేదు. ప్రతిపక్షులు స్త్రీపునర్వివాహవిధులుగా రెండధర్వణశ్రుతులను వ్రాసియున్నారు. అవి స్త్రీపునర్వివాహ మునువిధించుచున్నవనుట పరిహాసకారణము.

౬ స్త్రీపునర్వివాహమునకువిధానమేర్పడియున్నదనియు.

ఈయారంభములకుదగిన శాస్త్రముగనపరిచిరేని చాలునని నాకుం
దోచుచున్నది అయినను ఇదివరకు ఈవిషయమై ప్రియాసపడిన ప్ర
తిపక్షులలో నొక్కరును ఇందొక యంశమున కయినను దగిన శాస్త్ర
మునుగనపరిచిరని నేనునమ్మను కాని వారుకొన్ని స్మృతి శ్లోకములను
గొన్ని శ్రుతులును తమకనుకూలములుగా నున్నవని భ్రమించి వానిని
వ్రాసియున్నారు అందు మొదటిది స్త్రీపునర్వివాహము చేయవచ్చున
నినందునకు ప్రతిపక్షులువ్రాసినది.

శ్రుతి యదేకస్మిన్యూపే ఈశ్రుతివలన సమకాలమునందొక స్త్రీప
లువురు పతులను పొందరాదని అర్థమువచ్చుచున్నది గానభిన్నకాల
ములయందుకూడదని స్పష్టమవుచున్నదని ప్రతిపక్షులు వ్రాసినారు.

ఖండనము

౧—యూపస్తంభము పోయినపిమ్మట దానికిగట్టిన రశనకుమరియొక
యూపస్తంభమును గూర్చుట యేక్రతువునందును గానము

౨—దేశాంతర గతులైన మాత్రముచేత సమకాలమునందే స్త్రీయి
తరునిజేసుకొన వచ్చునని చెప్పుచున్న ప్రతిపక్షులు తామే సమకాలమం
దుకూడదని చెప్పనవకాశము లేదు.

౩—ద్రౌపదిమొదలగు ననేకస్త్రీలుసమకాలమందే అనేకపతులుగల
వారైరని భారతాది గ్రంథములయందుగనపడుచున్నది,

౪—సమకాలభిన్నకాలములని గానియా అర్థము వచ్చునట్టిగాని
పదములుపయిశ్రుతియందులేవు. కాబట్టియీ నాల్గు హేతువులవలన
నుపయిశ్రుతికి ప్రతిపక్షులు వ్రాసిన యర్థము అసంగతమయినట్టు నే
నువేరేచెప్పనక్కరలేదు,

శ్రుతి—తస్మాదేకస్య బహ్వ్యోజాయాభవంతి। నైకస్యైబహవస్సహప
తయః। గ్రహణం సహశబ్దస్య పర్యాయాద్బహవోధవాః స్యురితిప్ర
తిపత్త్యర్థం। ప్రాజాపత్యవచస్తథా॥ పయిశ్రుతియు భాష్యమునందలి
క్రిందిశ్లోకమును వ్రాసిశ్రుతియందుసహశబ్దమున్నదనియు ఆసహశబ్ద
మునకర్థము. భిన్నకాలములందు స్త్రీలకు బహుపతులుగలుగుదురని

వ్యాఖ్యాతలే వ్రాయుచున్నారుగాననిందువలన స్త్రీపునర్వివాహముసే
యవచ్చునని యుప్రతిపక్షులు చెప్పుచున్నారు

ఖండనము

౧—మంత్రవిధి నామధేయములందు ఇదివిధియా తదితరమాయని
యాలోచింపవలయు. ఇదిమంత్రముగాని విధిగాదనిననయందరును ఒ
ప్పుకొనవలసినదే కావున ఈశ్రుతి స్త్రీపునర్వివాహమునువిధింపనేరదు.

౨—స్యుః అను పాఠముకూడనున్నది. అప్పుడీయర్థమునకే అవకాశ
ము లేదు.

౩— కులమువిడిచిన వెడిపెలకుపర్యాయమందు పతులనేకులున్నారు
గాన అట్లుండుదురని చెప్పినను చేసుకొనవచ్చునని చెప్పినట్లుకాదు.

౪—కులస్త్రీలకే సమకాలమందే కొన్ని నిమిత్తములచేత పునర్వివా
హము కూడునని చెప్పెడి వానికి భిన్నకాలములందు కూడునని చెప్పు
టకవకాశము లేదు.

౫—ద్రౌపది మొదలగువారికి సమకాలమందే యనేకపతులుండిరని
కానబడుచున్నది

౬—బహవోధవాః అనునప్పుడు బహవః అధవాః అనివిభజించి
అనేకులగు. ధవసదృశులు కలుగుదురని యైనను చెప్పవచ్చును.

కాబట్టి ఈ హేతువుల వలన విచారించగా యీశ్రుతి స్త్రీపునర్వివా
హమును చేయవచ్చునని చెప్పుచున్నదన్నమాట నమ్మదగినది కాద
నుట స్పష్టము.

పయిన వ్రాసిన రెండుశ్రుతులకును సమకాలమందు స్త్రీకిపునర్వివా
హము నిషేధముగాని భిన్నకాలములయందు నిషేధముకాదని చెప్పి
తిమా యింకొకబాధకూడను వచ్చుచున్నది అదియేమనగా భిన్నకా
లమనగా పెనిమిటిచచ్చినపిమ్మట ననియర్థము చేసితిమా ఈయర్థ
ము యేభాష్యమందు యేశాస్త్రమందు యేపురాణమందు వ్రాసియున్న
దో ప్రతిపక్షులుచెప్పవలసియున్నది కొన్నిస్మృతులలో జెప్పబడియు
న్నప్రకారము దేశాంతరగమనాది నిమిత్తములచేత పురుషునివిడిచి
యుండుటయే భిన్నకాలమని చెప్పియున్నయెడల షండుని భార్యకు

కెప్పి ఎట్లు విచారించినా స్త్రీ పునర్వివాహము లేకుండ చేసినందున పాపమే లేదే చండాలుగనేమట యేమి బాగుగనున్నదో చూడుండీ

౨ వేదములయందును శాస్త్రములయందును పెద్దల యాచారమందును ఏదియెట్లుగా నుండినను మనకు. భగవంతుడిచ్చినయంత జ్ఞానమును తోడు జేసికొని ప్రవర్తింపవలయునను సకలమైనవివేకి వారి నామంబుల నోటబట్టక, వర్ణాశ్రమధర్మములను గూడ క్రమక్రమముగ తగ్గింప ప్రయత్నముసేయుచు పూర్వులకట్టుబట్టములను బాలమట్టువరు దూషించుచువచ్చిన వారికంటే చండాలురు పెక్కుమదుంగు లెక్క-డనుట కేమిసందేహము.

౩ ఎట్లులైనను మనపెద్దలేమి ప్రతిపక్షులపెద్దలేమి వేదశాస్త్రములకు సరియైనయర్థమును గనిపెట్టి స్త్రీ పునర్వివాహములు లేకుండ జేసియుండగా ప్రతిపక్షులు క్రొత్తగా వేదార్థములు వ్రాయుటకంగీకరింతు వారెవరు ఆయర్థములకు మూలాధారము లెవ్వి. వాని కుదాహరణము లెక్క-డ? కాబట్టి వేదవిశ్వాసరహితత్వము నిజముగా నే పక్షమందున్నదియు శ్రీమన్నారాయణమూర్తికి దెలియవలెను గాని మరి స్వదూత్రులకు దెలియదు తెలిసినను అట్టినీచుల నేమియు జేయజాలరు.

ఇకను తర్కశాస్త్రములవిషయమయి తరువాత నాలోచించినను ముఖ్యముగా ప్రతిపక్షులు తమపట్టుగొమ్మగా నెంచుకొనిన పరాశరస్మృతి వారికెంతయనుకూలముగానున్నదో విచారించుటయే ముఖ్యమని తలంచెదను.

మాటిమాటికిని ప్రతిపక్షులు చంకలుగొట్టుకొనుచు ఈవిషయమై వ్రాయుచున్న పరాశరస్మృతి శ్లోకములకు వారుచేసిన యపార్థములను క్రమముగా ఖండించుచున్నాడను

కృతేతుమానవాధర్మా స్త్రేతాయాం గౌతమాస్మృతాః। ద్వాపరేశంఖలిఖితాః కలౌపారాశరాస్మృతాః॥

ఈశ్లోకమునకు కలియుగమున పరాశరోక్తములే ధర్మములుగాని యితరములు కావని ప్రతిపక్షులు అర్థముచేసి సర్వేష్వపి యనుశ్లోక

మః పరాశరస్మృతిలో వ్రాయబడియున్నదిగాన నష్టాదినిమిత్తముల యందు స్త్రీలు పునర్వివాహము చేసికొనవచ్చునని ఢంకగొట్టిచాటుచు న్నారుగాని యీవాదము నెలవుకుటనే ఢంకగొట్టునది వారెరుంగ రు అదియేమనిన.

ఈస్మృతియే కలియుగస్మృతిగాని ఇతరస్మృతులు కావని చెప్పినయె డల గర్భాధానాదులగు షోడశకర్మలను గూర్చి యీపరాశరస్మృతి యేమాత్రమును చెప్పనందున ఆకర్మలు కలియుగమునందు లేకనేపోవ లసివచ్చును

౨ ఈస్మృతియితరస్మృతులతో పాటు కలియుగధర్మములను చెప్పు నంటిరా యితరస్మృతులలోని కలినిషేధాదులు వచ్చి ఈస్మృతిలోనికొ న్ని విధులకు విరోధములగును

౩ ఈస్మృతిలో చెప్పబడనివి మాత్రమే యితరస్మృతిధర్మములుగా గ్రా హ్యములంటిరా యీస్మృతిలో చెప్పబడిన క్షేత్రజకృత్రిమ సుతులును గోపాలాన్న భోజ్యత యు కూడను అనుష్ఠేయములే కావలసివచ్చును

౪ మనుగౌతమశంఖలిఖిత స్మృతులు కలియుగంబునకు చెప్పబడి యుండలేదుగాన వానిని బొత్తుగా విడువవలయునుగాని తక్కిన స్మృతు లు సామాన్యములు గనుక ఏస్మృతి కనుకూలించి యున్న శ్లోకార్థ మునాయుగమునందు గ్రహింపవచ్చునంటిరా అశ్వాలంబ గవాలంభా దులకు కలినిషిద్ధములని చెప్పిన వ్యాఘ్రపాదలౌగాక్షి గార్గ్యవచనాదు లకు ప్రయోజనమే లేకపోయెను.

౫ ఇతరస్మృతులు నిష్ప్రయోజకములగుట యీశ్లోకము వలనని శ్చయమే గాని పరాశరస్మృతిలో చెప్పబడని యంశములను మన్వాది స్మృతిచతుష్కమువలన గ్రహించవలయునందురా కన్యాదిస్మృతు లయందు చెప్పబడిన వివాహదీక్షాదులకు గతియేమి స్మృతులయందు లేనేలేదు. గనుక యీశ్లోకమునకు అర్థమెట్లుగా చేయవలయు ననిన.

కృతయుగమునందు మనువుచే చెప్పబడినవి ధర్మములనబడినవి ద్వా పరయుగమునందు గౌతమునిచే చెప్పంబడినవి ధర్మములనబడినవి కలి

శ్రు॥ యాపూర్వంపతింవిత్వాఽథాన్యంవిందతేపరం। పంచౌదనంచ తావజందదాతోనవి యోషతః। సమానలోకోభవతిపునర్భువాపరఃపతిః। యోజంపంచౌదనం దక్షిణాజ్యోతి షందదా తి ఒకపెనిమిటిని మొదటబొంది మరియొకపెనిమిటిని బొందె నా। అజాపంచౌదనమను ప్రాయశ్చిత్తమువలన పునర్భువుతో డసమానలోకముగలుగునని శ్రు యందున్నంతమాత్రము చేత నేపునర్వివాహముకూడునని చెప్పుటజూడగా కల్లుదాగిన బ్రాహ్మణుడు కృచ్ఛ్రత్రయమువలన పవిత్రుడగునని చెప్పినంతమాత్రమున నే బ్రాహ్మణుడు కల్లుదాగవచ్చునని చెప్పుటవలె నేయున్నది

శ్రుతి అథర్వణము.—ఉత యత్పతయోదశస్త్రియాః పూర్వే అబ్రాహ్మణాః। బ్రహ్మాచేత్ హస్తమగ్రహీత్ సఏవపతిరేకధా। బ్రాహ్మణాఏవపతిర్న రాజన్యో నవైశ్యః। తత్సూర్యఃప్రబ్రువా నితి పంచేభ్యోమానవేభ్యః॥

ఒకస్త్రీకిమొదట బ్రాహ్మణులు కానివారుపదిమందిభర్తలై ఆమెను బ్రాహ్మణుడు పాణిగ్రహణముచేసికొనుపక్షమున అతడేయామెకుపెనిమిటియనియు బ్రాహ్మణుడేపతిగాని రాజన్యుడును వైశ్యుడునుపతిగాడనియు- ఈయర్థమునుఐదుజాతుల మానవులకును సూర్యుడుచాటుచుతిరుగుచున్నాడనియు వయిశ్రుతి బోధించుచున్నది అని ప్రతిపక్షులు వ్రాసిరి.

ఈమంత్రార్థముననుసరించి ప్రతిపక్షులు ప్రవర్తింప బూనిన యెడల వర్ణాశ్రమధర్మములెంతచక్కగానైననీదేశమందు వృద్ధిబొందుననుటకు లేశమయినాసందేహమున్నదా అదియేమనిన ఒకతెమొదటమాలవానిని వివాహము జేసికొనిపిమ్మట నొక మంగలవానినితరువాతచాకలివానిని పిదపనొకకోమటిని తదనంతరమొక క్షత్రియుని తుదకొక బ్రాహ్మణుని వివాహముజేసికొని యాబ్రాహ్మణుడుజేయు సోమచయన వాజపేయాది యాగములయందు సామిదేవమ్మననిపా గడ్తకెక్కుటకూడదని యనువారువేదబాహ్యులుగారా? అహాహా యేమిచిత్రము విధవావివాహ నిర్వాహకులకు, ఆడబోయినం దీర్థ

మెదురామెనని యట్లుదారికివదిగదా చక్క-ని శ్రుతిఏమిభాగ్యము. స
కాని యీ శ్రుత్యర్థముమన ప్రతిపక్షులమతము ననుసరించిన వారి
గైకొనివర్ణించిరేని మనమేమియునవలదు గానిమనమీ శ్రుత
మరియొకయర్థమున్నదేమోలేకయది స్త్రీపునర్వివాహములని మత్త
మేచెప్పబడినదో అనిగట్టిగానాలోచించుకొనిగానిఅట్లువర్ణింపవ
లదు ఏమనిన బ్రహ్మబీజంబు వలన చండాలికి బుట్టినవాడయిన సునవ
సార్ధ్రాఖ్యుడుఅనినవ్వుమదాబ్రాహ్మణుడు చండాలిని వివాహము చేసు
కొనవచ్చుననియర్థముసేయరాదు మరియేమిగాకే నవలయుననిన బ్ర
హ్మతేజస్సుసర్వోత్కృష్టమనిచేయవలయును, అర్థవాదలనగానివిమే
కాబట్టి యీశ్రుతికిని బ్రాహ్మణుడు సర్వోత్కృష్టుడుగా సూచ్యము
చాటుచున్నాడని యర్థము గాని ఒకలెనీచజాతులవారిని వరియించి
నిమొదట వివాహము జేసికొనవచ్చుననియు పిమ్మట బ్రాహ్మణుని వి
వాహము జేసికొనవచ్చుననియు అట్లుజరిగించినది సోమిజేవమ్మగా
వచ్చుననియు అర్థముకాదు గనుక యీశ్రుతికి ప్రతిపక్షులు జేసిన
యర్థముయొక్క చక్కదనమును వారే మెచ్చుకొనవలయుగాని
మనము మెచ్చవలసినది కాదు. ఈవయినవ్రాసిన యన్ని హేతువులవ
లను ప్రతిపక్షులు తమకనుకూలములని నమ్మిన శ్రుతులు తోడనే ప్రతి
కూలము లైనందున దీర్ఘవిచారగ్రహగ్రస్తులు గాకమానరని నాకుతో
చుచున్నది.
వేదములయందు స్త్రీపునర్వివాహముచేసికొనవచ్చుననియున్నప్పటికి
ని యట్లాచరించలేదు గాన మనమందరమును వేదవిశ్వాస రహితుల
మైనట్లును కావునమనము కర్మచండాలురమైనట్లును ప్రతిపక్షులుమన
కు బుద్ధిసెప్పుచున్నారు. దీనికి
యస్తు వేదవిశ్వాసరహితో ధర్మాత్పరాఙ్ముఖః। తస్మాత్సుప్తతిసజన్మనా
బ్రాహ్మణోపికర్మచండాలోభవేత్ -ఇదివ్రాసియున్నారు. ఇందునకు
౧ ప్రతిపక్షులుచెప్పినట్లయినను వేదశాస్త్రాదులుస్త్రీపునర్వివాహ
ముచేసికొనకయుండుట పుణ్యప్రదమనియు, ఒకవేళలోకముననుసరిం
చిచేసికొనినను దోషములేదనియు తెలుపుచున్నవందురు. పోనీ? వా

వచ్చియుండి నష్టము గాన కలియుగమువారు వడవలేరనుట స్పష్టము. పూర్వయుగములయందు యథేచ్ఛగా వర్తింపగూడిన విధవావివాహమున్నయెడల ఇప్పుడేమి? వివాహమే చేసికొనరాదా! విధవావేదనమును విధవావివాహమును పూర్వయుగములయందు యోగ్యములుగానే యెన్నబడినవనియు విధవావేదనోక్తనియమములు దప్పి వర్తించుట దోషాపాదక మెట్లగును కావున విధవావేదనముదక్క మరియొక యోగ్యమగు విధవావివాహము లేదనుట స్పష్టము.

కాబట్టి పూర్వయుగములయందయినను కొంతమట్టునకు యోగ్యముగానే యెన్నబడినది విధవావేదనమే కాని యథేచ్ఛము ప్రవర్తింపదగినయాథావివాహము కాదని యెంత స్పష్టముగానయిన దెలియుచున్నది

ఇదియునుంగాక నాన్యస్మిన్విధవానారీ నియోక్తవ్యాద్విజాతిభిః అని చెప్పెడి మనుస్మృతిశ్లోకార్థమును దానిక్రింద వ్రాసిన కుల్లూకభట్టీయ వ్యాఖ్యానములోని స్త్రీణాం మేకపతిత్వధర్మ, మనాదిసిద్ధ మనువచనార్థమును, చక్కగా గ్రహించిన యెడల దేవరాదులనియోగింపవలదుట తప్ప స్వేచ్ఛను ప్రవర్తింపదగిన వివాహము, అయుక్తమయినట్టు ప్రతిపక్షులేల యొప్పికొనరు. ఇదియిట్లుండగా దన్నుగట్టుకొన బ్రాదు తానే తెచ్చికొనెననినట్లు ప్రతిపక్షులొక్కచక్కని పారాశరశ్లోకము మనకందిచ్చుచున్నారు. గానివానికి వారుచేసిన యర్థము ఎంత పరిహాసాస్పదమైయున్నదో చూడుండి!

విధవాయాధవేత్కన్యా నిర్దోషాభర్తృవర్జితా। తస్యావాసః పితుర్వేశ్మ సలజ్జాచైవసర్వదా॥ దీనికివారు వ్రాసినయర్థము. విధవయైనకన్యక నిర్దోషురాలై పతిచేతవిడువబడెనేని సర్వదా సిగ్గుగలిగి తండ్రియింటనేయుండవలయును అనివ్రాసినారు అహహా! యెంత వ్యర్థముగానున్నది యీయర్థము. మగడుగలదికూడవిధవయగునా బోలును! మరియొకనిగట్టుకొనినదైనను దానివిధవాత్వము పోదుకాబోలును. అయ్యో! ప్రతిపక్షులకోరికెలిదేరినా విధవల ముండమోపిడనమువోలేదుగదా!

దీనికి నేను వ్రాసిన గ్రంథము బాగుగా నుండెనేని న్యాయమార్గమునను
సరించి వాదవచ్చునోయదున్నాను   యాకన్యావిధవాభవేత్ యా
వసిదోషా ధర్మ్యవర్జితా తాకస్యాః పాసః పిత్ర్యవేశ్మ (సా) సర్వదాస
౦ జైవ

విధవయగుకన్యకయనుదోషము లేకనే మగని చేతవిడువబడిన
దియు తండ్రియింట నుండవలయును. అదియెల్లప్పుడు శిగ్గుకలిగియే
యుండవలయును. దీనివలననే విధవయగు కన్యకసంబంధము పుట్టినిం
ంటబడి యుండవలయుననిబాగా శరుణవాఱు చెప్పి యుండగా ఇట్టి
పరాశరము నవిచారించి నూతనమైన నష్టే మృతే యనశ్లోకము పా
రాశరమని భ్రాంతిపడుట కేమికారణమో తెలియదు.

మొదట నేకన్యక అనేవిధవయగుట దానికి పునర్వివాహమగుటయ
ప్పుడును అదివిధవగానే యుండుట ఇన్ని విశేషములతోగూడిన దానికే
పురుషుడు సంగమించుట దోషమేయుయుటయనిదే దానిని విడిచిపె
ట్టుట అప్పుడది తండ్రియింటికి సేరుట ఎట్లు సంభవించునో బుద్ధిమం
తులాలోచించితిరా ప్రతివాదుల వాదబలము తేటపడకపోదు.

కాబట్టి పూర్వయుగములయందేది యెట్లున్నను కలియుగము సం
స్త్రీ పునర్వివాహము కూడదనుటకు పరాశరస్మృతియే ప్రమాణము
ష్టే మృతే ప్రవ్రజితే యనుశ్లోకము శంఖస్యవచనం యథా అను శబ్దసా
ద్యముచేత కూడను పరాశరమతము కాదట్లు స్పష్టమగుచున్నది
ందువ

ద్యేష్టభ్రాతా యదా తిష్ఠే దాధానం యైవకారయేత్ అనుజ్ఞాత
ఋర్వీత శంఖస్య వచనం యథా। నష్టే మృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే
తౌ। పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే॥

కావుననే వ్యాఖ్యాతకూడను యుగాంతరవిషయమని వ్రాసెను స్త్రీ
నర్వివాహము పరు శంఖుడభ్యనుజ్ఞ యిచ్చియుండినను కలినిషిద్ధము
వ పరాశరుడామతము చెప్పడాయెను. శ్లోకములు వేరైయు
గా పరుశ్లోకము యొక్క అంతిమపాదము అశ్లోకము యొక్క అర్థ
మపూర్తిగా చేసి తిరుగా ఒకశ్లోకార్థము పరికించునా యని

యుగమునందు పరాశరోక్తములు ధర్మము లనబడినవి. ఆయాయుగ
ములయందలిమనుజులుక్రమక్రమముగ బలహీనులయినందున|కృతయు
గధర్మములలో సాధ్యమయినంత మట్టునకు త్రేతాయుగమున మా
ర్పబడినవి కృత త్రేతాయుగములందలి ధర్మములలో సాధ్యమైన
మట్టునకు ద్వాపరంబున మార్పబడినవి సమర్థతలేకపోవుట చేత నీక్రిం
ది యుగములవారు పయియుగములధర్మములను గొన్నిటిని మార్చి
కొనినారుగొన్నిటిని మానికొనినారు గాని అట్లాచరించినందునదోష
మువచ్చునని కాదు కానిసమర్థులయిన పయియుగములవారు మా
త్రముకింది యుగములధర్మములను నాదరించుట దోషాపాదక మవు
ను కాబట్టిపారాశరములనగా అసమర్థులును అల్పాయుష్కులునగు
మనుజులు ఆచరింపజాలరని కృత త్రేతా ద్వాపరయుగధర్మములలో
పరాశరులవారిచేత మార్పబడి చెప్పబడి యున్న ధర్మములని యర్థ
ము— గనుకనట్టి ధర్మమునకు శేషంమునవిభాషితం అనినందునయి
తరస్మృతులలో చెప్పబడినసాన్య ధర్మములునుకలియుగంబునను పై
యములనుట చక్కగానుండును.

కాబట్టిమన్వాదిస్మృతులలో నున్నయర్థమే యీపరాశర స్మృతి
యందునునున్న యెడలనది పారాశరము కాదుమన్వాదిస్మృతులయం
దెచ్చుట నుగానరాని యర్థమునీపరాశరుడు జెప్పినప్పుడది పారాశ
రమనబడును ఒకయర్థము మన్వాదులందరివలన జెప్పబడినట్లున్నప్పు
డు పూర్వుడుమనువు గనుకమానవమని చెప్పుటసుతరము ఇదియును
గాక పరాశరునిచే జెప్పబడినయర్థము మాత్రము గావలయుగాని
శబ్దమువలననే మిప్రయోజనమున్నది పరాశరేణోక్తోర్థః పారాశరః
యీపమునయర్థమునుబట్టినష్టేమృతే ప్రవ్రజితేక్లీబేచ పతితేపతౌ
పంచస్వాపత్సునారీణాం | పతిరన్యోవిధీయతే అనుశ్లోకార్థముపా
రాశర మామానవమాయని యోజింతము

యీశ్లోకమునుస్మృతిలోకూడనున్నట్టు పారాశరస్మృతి వ్యా
ఖ్యానమునందు అత్రిమనుః | అని వ్రాయంబడియున్నది నారదస్మృతి
యందు స్పష్టముగ గానబడుచున్నయున్నది అందువలననిది మానవము

గాని పారాశరము కాదని బాగుగా తేటపడుచున్నందున యీశ్లోక
ము కలినిషేధములను జెప్పినితరస్మృతులచేత బాధింపబడనువచ్చు
ను యుగాంతర విషయమని చెప్పనువచ్చును కాబట్టి యీరెండు యు
క్తిచేతనే ప్రతివక్షులవాదము ఖండము జేయకపోదు అయిననుదీనికూ
ర్చి యింకనుకొంతమట్టునకు వ్రాయుటయే మంచిదనితలంచుచున్నాను

కృతేతుమానవాధర్మాయనియనశ్లోకార్థము బార్హస్పత్యముగాని
పారాశరముకాదు బృహస్పతి చెప్పినదిపరాశరుడు జెప్పినాడుగా
నిపరాశరుడుక్రొత్తగా జెప్పినది కాదు అందువలన బృహస్పతి యు కలి
యుగధర్మములను జెప్పినవాడేయగుచున్నాడు అట్టిబృహస్పతియే ఉ
క్తానిరోగామునినా । నిషిద్ధాస్వయమేవతు యుగక్రమాదశక్త్యేయం
కర్తుమన్యైర్విధానతః। తపోజ్ఞానసమాయుక్తాః కృతే త్రేతాయుగే న
రాః ద్వాపరేచకలౌన్నాణాం శక్తిహానిర్హినిర్మితా । అనేకధా కృ
తాఃపుత్రాః ।ఋషిభిశ్చపురాతనైః । నశక్యంతేధునాకర్తుం శక్తిహీ
నైరిదంతనైః। అనివిధవావేదనమును కలియుగమువారు శక్తిహీనులను
కారణమునుబట్టినిషేధించియున్నాడు బృహస్పతిముందురాగల పరా
శరస్మృతినుద్దేశించి యది కలియుగ సంబంధియని వ్రాసి యుండెను
పరాశరస్మృతి విధవావేదనము విధించుననికూడను తెలిసి యుండవల
సినదే. అట్లయినచో తనమొదటివచనమునకు విరోధముగా ఈశ్లోక
ములవ్రాయును, కాబట్టి నష్టేమృతేయనుశ్లోకార్థము కృతేతు మానవ
వాధర్మాః అనుశ్లోకార్థమువలననే బాధింపబడియెడి.

అయినను ప్రతిపక్షులు విధవావేదనమును, విధవావివాహము
నుశాస్త్రములనిఖండించి అక్రమమేయనురాసియుండనున్నారు. అదిఎంత
తచక్కగానున్నదో నిర్మలమైన యంతఃకరణముతో విచారించిన
యెడల దెలియును. అసమర్థులగాన కలియుగమువారు విధవావేదనము
చేయరాదు అనినందున నేమి తెలుసుకొనవచ్చునో విచారింతము.
విధవావేదనము అనగా ఒక పురుషునిమాత్రము గనుపర్యంతము స్త్రీ
పతికను గొన్ని నియమంబులకు గట్టుపడి సంభోగించుట ఈవ్రతము

గ్రంథసందర్భములను చూచినవారమగు అలాగయిన మొదలయినత
ధములటుండగా నీశ్లోకముతరువాత నొకటివిడిచినపిమ్మట
త్రిశ్శః కోట్యర్ధకోటీచ యానిలోమాని మానుషే తావత్కాలం
వసేత్స్వర్గే భర్తారం యానుగచ్ఛతి॥ వ్యాళగ్రాహీయథావ్యా
ళం బలాదుద్ధరతే బిలాత్ ఏవంస్త్రీపతిముద్ధృత్యతేనైవ సహా
దతే... అను రెండుశ్లోకములున్నవి మొదటివాని యంతి
దము రెండవవాని కనుసరించుచున్నది లేకున్న రెండవశ్లోకమున
కిస్త్రీపదమునకు సహగమనము నర్థమేరాదు ఇదియునుగాక మన
మరియొకవిధమునవిచారించినను, ఈశ్లోకార్థమే గాక యీశ్లో
ముకూడను పరాశరస్మృతిసంబంధి కానట్టే తెలుపుచున్నది
మెట్లన

పరాశరుడు గ్రంథావసానమునందు.
ఏతత్పారాశరంశాస్త్రంశ్లోకపంచశతాధికం। త్రిసప్త
తిసమాయుక్తం। ధర్మశాస్త్రస్యసంగ్రహం॥
ఈపరాశరశాస్త్రము ఐదువందల డెబ్బది మూడుశ్లోక
ములుకలది అనిచెప్పియున్నాడు.
మాధవాచార్యుడుతనవ్యాఖ్యానప్రారంభమునందు.
ద్వేశతేద్వాదశాధ్యాయాః శ్లోకాఅష్టౌనవత్యతః
ఐదువందలతొంబదిరెండు శ్లోకములను తానువ్యాఖ్యానము
చేయుచున్నట్లు చెప్పియున్నాడు
ఇందువలనపరాశరోక్తములుకానివి పందొమ్మిదిశ్లోకములు మా
ధవాచార్యుని నాటికి కలిసియున్నట్లు తెలియుచున్నదేగదా ఆకలిసి
న శ్లోకములేవోయేర్పరుచుట దుస్తరమైన పనియైనను ఈనష్టే
తేయనుశ్లోకముయొక్క యావదక్షర పజ్తి మాత్రము నితరము
క్తమని మనముగట్టిగావాదింపవచ్చును ఎట్లనగా వివాహప్రక
రణము మాధవాచార్యుడు వ్రాసినప్పుడు అత్రిమనుః అనియీయ
పజ్తి నే వ్రాసియున్నాడు నారదస్మృతియందును యీయుక్తపజ్తి
శ్లోకమే వ్రాసియున్నాడనుట మనప్రతివాదులునుమనమునునెరిగియు

యే — అట్టిస్థితిలో మనయిది పరాశర స్మృతిశ్లోకమే యనుట బాగు న్నదో మాధవాచార్యునినాటికి చేరియున్న సందర్భము శ్లోకములలోనిదియనుట బాగుగానున్నదో చెప్పవలెను।

ఇవియన్నియు గాక యీనష్టేమృతే శ్లోకము పరాశరులవారు చెప్పినదికాదనుటకు మంచిహేతువున్నది అదియేదనిన

పతౌ అనుపదము సాధువైనను అసాధువైనను ఆర్షము గా. అది గరము మనకక్కరలేదను కొందము కాని పరాశరులవారి కాలమున ఆపదమునకెట్టి వాడుకయున్నదో పరాశరుడితరస్థలములయందు దెట్లు వాడుకొనియున్నాడో పరాశరుని కుమారుడును శిష్యుడునైన వ్యాసుడు ఈపదమును తనగ్రంథములయందు యెట్లుగా ప్రయోగించియున్నాడో దానినిబట్టి యీశైలి పరాశరునిదా కానిది తెలియవచ్చును.

యాజ్ఞవల్క్యస్మృతి. — శ్లో॥ మృతేజీవతివాపత్యా యానాన్యముపగచ్ఛ
సేహకీర్తి మవాప్నోతి। మోదతేచోమయాసహ

పారాశర్యమనుహోరా శాస్త్రమునందు.

లుప్తే రాశగతే పత్యా। ధనేశే కేంద్రగేయది తానేపత్యా అనిచెప్పియున్నాడు.

భాగతము భీష్మపర్వము

పత్యాహతేసుఃఖ్యైః పగాదిశ చేతనా పరాశరకుమారుడును శిష్యుడునునైన వ్యాసుడు పత్యా అని ప్రయోగించియున్నాడు

కాబట్టి యీ హేతువుచేత విచారించినను ఈశ్లోకము పారాశరముకాదని తేటపడుచున్నది

ఇవియున్నియునిట్లుండగా ఈశ్లోకము యొక్క బలమెట్లున్నదో విచారింతము. నష్టేమృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ పంచస్వాపత్సు నారీణాం। పతిరన్యో విధీయతే

పతిదేశాంతరగతుడయినను చచ్చినను సన్యసించినను పురుషత్వముపోయినను జాతిభ్రష్టుడయినను స్త్రీలకు ఇతరుడయినపతి విధింపబడుచున్నాడు

ఈయర్థము వేదమునకు కేవలమువిరుద్ధము గానున్నది అకేదియ
దురేమో మనముచేసిన యర్థము నుబట్టి యుదేకస్త్రీయ యొప్పే న
ను యజుర్వేదమంత్రమును తస్మాదేకస్య యను ఋగ్వేదమంత్రమును
స్త్రీకి పునర్వివాహమును నిషేధించుచున్నవి ఈయిరెండు మంత్ర
ములకును ఉదీర్ష్వనార్యభిజీవ యనుమంత్రమునకును ప్రతిపక్షుల
చేసిన యర్థమును బట్టి చూచినను మృతుడైనప్పుడు మాత్రము స్త్రీకి పు
నర్వివాహ మంగీకర్తవ్య మయినట్లు కనపడుచున్నది ఇప్పుడీశ్లోకా
ర్థము అన్ని యర్థములకు గుటుకున మింగివేసినదేయింకా వేదవిరు
ద్ధము గా కమరియేమున్నది ప్రతిపక్షుల మతమందు యీశ్లోకములోని
మృతే అను రెండక్షరములు మాత్రము వేదవిరుద్ధము కాదని చెప్పగలరు
ఆ రెండక్షరములనిమిత్తమీశ్లోకము పరమప్రమాణముగా గ్రహించ
చుచెప్పుటకు ప్రయోజనము మాత్రము కనపడదు అయినప్పటికిని
మృతే అను రెండక్షరముల యర్థము తర్వాత శ్లోకము వలన గలుగు
నిషేధవిధివలన బాధింపబడినది.

మృతే భర్తరి యానారీ । బ్రహ్మచర్యే వ్యవస్థితా । సామృతా లభ
తే స్వర్గం యథాతే బ్రహ్మచారిణః॥

యీశ్లోకార్థము భర్త చనిపోయినపిమ్మట స్త్రీ బ్రహ్మచర్యమును వ
హించి అందువలన గలుగుఫలమును జెప్పుచున్నది కాబట్టి మృతే యను
రెండక్షరములు తర్వాతను వెంటనే బలహీనములైనవి స్త్రీలకు సహగమ
నము మొదటిధర్మమనియు రెండవధర్మము బ్రహ్మచర్యమనియు మూ
డవధర్మము పునర్వివాహమనియు పరాశరులవారి తాత్పర్యము గాన
సమానముగ విధించినాడని యు ఇందున నష్టే మృతే శ్లోకము పునర్వి
వాహమును చెప్పుచున్నదనియు ప్రతిపక్షులుచెప్పుటమిక్కిలి యసం
గతముగానున్నది అట్లయిన యెడల నష్టే మృతే యను శ్లోకములోని యా
పద్ధర్మమును స్త్రీ పునర్వివాహమును చెప్పునది యేకదా! మృతే భర్తరి
యను శ్లోకార్థమును ప్రశ్నోత్తర్వార్థయనుశ్లోకార్థమును ఒకవిధవకే చె
ప్పబడియుండెగదా యొకటి దేశాంతరగతుడైనప్పుడు స్త్రీ బ్రహ్మచర్య
ము గాని సహగమనము గాని చేయవచ్చునా అట్లు కాని యెడల ఆశ్లోకము

లోనివికల్ప విధికిఫలమేమి అప్రోషిత పతికపెండ్లి జేసుకొన జేసినచో మిచేయవలసినది సన్యాసిభార్యయు షండునిభార్యయు పతితునిభార్యయు నేమిచేయవలసినది. వీండ్రు పునర్వివాహము జేసికొనవలసినదే గానివ్రతపతిక మాత్రము సహగమనబ్రహ్మచర్య పునర్వివాహములో నేదియైన జేసికొనవచ్చునని చెప్పుట కేమియాధారము కాబట్టి మృతేయను పదవిశేషవిధిచేతబాధింపబడినదని ప్రతిపక్షులు సయితము యొప్పుకొన వలసినదే ఆరెండక్రమములను వదిలిన పిమ్మట నష్టాదినిమిత్తచతుష్టయము నందుమాత్రమే స్త్రీతప్పకుండా వివాహము చేసికొనవలసివచ్చినది అట్లువివాహముచేసి కొనకున్న దోషము కూడా వచ్చునట్లున్నది ఈయర్థము వేదవిరుద్ధమని యుభయపక్షముల వారు చూపిసిన శ్రుత్యర్థముల చేతనుస్పష్టమగుచున్నట్టుముందు వ్రాసియున్నాను. కాబట్టియెన్నివిధముల చేతవిచారించినను పరాశరస్మృతి స్త్రీపునర్వివాహమునకు అభ్యనుజ్ఞ యిచ్చుచున్నదనుట అత్యంత భ్రాంతిమూలకమగుటనిశ్చయము. ఎట్లయినను ప్రతిపక్షులు మననొకటిమాత్రమడుగక మానరు అదియేమనిన.

నారదస్మృతి — నష్టేమృతేప్రవ్రజితఇత్యాది.
నారదస్మృతి.— అష్టౌవర్షాణ్యుదీక్షేతేత్యాది.
వాసిష్ఠస్మృతి.— పాణిగ్రాహేమృతేకన్యే త్యాది.
నారదస్మృతి.— ఉద్వాహితాపియాకన్యేత్యాది.
మనుస్మృతి — సాచేదక్షతయోనిస్స్యాదిత్యాది.
శాతాతపస్మృతి — ...తావపిహరేత్పూర్వామిత్యాది.
నారదస్మృతి — దేయాన్యత్రవివా... నావిచేత్యాది.

ఈస్మృతిశ్లోకములయొక్క అర్థములుసామర్థ్యము... లేదా యనువిమర్శమాత్రము చక్కగానాలోచించి న్యాయమైనసమాధానము చెప్పవలసియున్నది.

ఇందునకుమనుస్మృతిలోనొకవచనమున్నది.

నద్వితీయశ్చసాధ్వీనాం క్వచిద్భర్తోపదిశ్యతే.

మంచివారైనస్త్రీలకు రెండవభర్త శాస్త్రముందెక్కడను విధింప

స్త్రీ చేసికొనుటయు ఎరిగియుందురని నమ్ముచున్నాను. ఆయాచారము లేలయనుష్ఠించుటలేదో ఆకారణము మాత్రము వారు వెదకినారో లేదో అటమొడిసందేహము మాత్రమున్నది. అవియేదియునిన.

బోధాయనుడు. అనుష్ఠితంచ యద్దేవై ర్మునిభిర్యదనుష్ఠితం। నానుష్ఠేయం మనుష్యైస్తదుక్తం కర్మసమాచరేత్। దేవతలచేతను, మునులచేతను చేయబడినదీ మనము చేయరాదు వారిచేత చెప్పబడినది. మనది మనము చేయవలయును.

శ్రుతిస్మృతివిరుద్ధములయినపనులు మహాత్ములు చేసియున్నను వారిని దూషించరాదుగాని అవిమనము చేయుట మాత్రము కూడదు యీసిద్ధాంతము ప్రతిపక్షులకంతగా బాగుండునని తలంచవీలులేదు గాని మనవారు చేకొనవలసినదియగు అయిననుదమయంతీవృత్తాంతమంతసంగతముగా మన్నట్లునాకు దోచదు ఎందువలననగా పూర్వస్వయంవరము బ్రుతువర్ణుడెరుగునో లేదో మనకు ప్రత్యక్షముగా చెప్పు పురాగాధకానపడలేదు యుగాంతరచరిత్రము కూడనయ్యున్నది-

ఉలూపినిఅసాధ్విగా సుభద్రనిందించినట్లు యీక్రింది శ్లోకములో నున్నది.

భారతం అశ్వమేధపర్వను——నావరాధోస్తి సుభగే। నరాణాం బహుభార్యతా। ప్రమదానాం భవత్యేష। మాతేభూద్బుద్ధిరీదృశీ

ఇందుపురుషునకుబహుభార్యత్వమున్నది గాని స్త్రీలకు బహుపతిత్వము లేదనియు నీకిట్టిబుద్ధిలేకపోయెనని యుజెప్పబడియున్నది నాగలోకవృత్తాంతమును ద్వాపరయుగవృత్తాంతము——నిదియును అంతగా కలియుగమునందలి యవిగీతశిష్టాచారమని చెప్పవలసిన ప్రసక్తి లేదు. అవిగీతశిష్టాచార——యమై యీయుగమునందలి గొల్లలు, గవలలు ——లు మాదిగలుకూడను ప్రతిపక్షులవలన పేర్కొనబడిరి.

యీరాజ్యమునందు [illegible] ముందుగా దెచ్చిపెట్టునది [illegible] రేనట పిమ్మటనే క్రమక్రమముగా బ్రాహ్మణుల వర్ణాంత మాచరించు [illegible] చుండరట, ఇది విచారించగా వక్రనేయున్నది. గానియీ స్త్రీపునర్వివాహములు లేకుండుటముందుగా దెచ్చిపెట్టిన శిష్టులు నా

లేనని యెందు న్యూలను జేత మనమను మాసించవలసి వచ్చినది
న్దయెనననిది మాత్రముశిస్త్రాదార మెన్లుకాకపోవును. దుష్టమంత్ర
ని కష్టము లేకుండ ఇష్టమువచ్చినట్లు నిష్టించువాడే శిషుము కాబో
ను ఈ దార్థము నువరకు మనకు తెలియనే తెలియదు కనకనే మన
గాధస్వమును జూచి శిష్టులందరు పకపక నవ్వుచున్నారు మనప్ర
త్యు లంతలో శిషులయిపోవుచున్నారు తాము పట్టిన కోడికి మూడే
ళ్లని వట్టి పట్టుబట్టి మనమింకను శీఘ్రముగా శిషులను గాక బ్రాహ్మ
దివస్నానశ్రీమ ధర్మములను విడువజాలకపమో మోక్షము ఏమో
గ్నమువచ్చునని స్వాధ్యాయజపహోమనస ధ్యానములతో మునిగి తేలు
న్నాము.

ప్రతిపక్షులయి యీలాగున జెప్పగా కొందరయినను శిష్టులు కొగ్రహో
గాని బహుశః మనమాటలకు చెవియొగ్గి శిష్టులలో [illegible] దుష్ట
ము దుగాడని తోచుచున్నది.

స్త్రీపునర్వివాహము నహవిధానమేప్పుడయున్నదని కనవరచవ[illegible]
దువరు.

ఈవిషయమై ప్రతిపక్షులు ప్రథమవివాహమునకెట్లో దీనికి నట్లని
యుటతప్ప ప్రత్యేకముగా నేదియు జెప్పలేదు. ప్రథమ వివాహమం
ు దీనికిని బెట్టినమొదల ననేకబాధలు గలుగుచున్నవని యొంచెవిన
యున్నాడను.

ట్టి నా నేర్చిన ద్వారా నెప్పటికి దోచినంతవరకును స్త్రీపునర్వివా
ము ఎల్ల విధములనే చేయ[illegible] తోచినందునను మనకంటే స్వా
మర్థులగు లేక బుద్ధిమంతులైన మనవసూర్వులు ఆచరించి యుండ్రు
వలనను ఆసరికి ప్రతిపక్షులు చేసినప్రసంగమంత నా[illegible]కవత్
గా దోచనందునను నాయిష్టదైవమగు శ్రీమద్గోపాల దేవర[illegible]
రాహ్యానయంబున్నకిట్లు బోధించినందునను బుద్ధిమంతు ల
ందరిప్పటి పెద్దలనభిప్రాయంబుల్లును ఇట్టివియైనందునను మ
నొవదాష్టులవలె గొందరప్యుత్పన్నులు విచారించకనే మోసపో
యనభయంబువలనను సులభమైలిని యుపన్యాసము స్వకీయవ

బడదు అనియర్థము దీనివలననే చెడిపెలకు రెండవభర్త విధింపబడుచు న్నాడనుట స్పష్టమగుచున్నది. అట్టి యసాధ్వులైనను నిమిత్తములే విది యొకనే యొకభర్తను విడిచి మరియొకని గట్టుకొన రాదనియు అనిమిత్తము లిట్టివిగ నుండవలయుననియు, ఈశ్లోకార్థములు బోధించు చున్నవి.

చెడిపెలకు మాత్రమే యీవిధులయిన మొదల శాస్త్రోక్త మార్గము ననుసరించినందున వాండ్రకేమి ఫలమనిన ఫలము, ద్వివిధము, దృష్టఫ లము, అదృష్టఫలమునని దృష్టమిహలోకము, అదృష్టము పరలోకము కాబట్టి యీపైశ్లోకముల మార్గమున ననుసరించి పునర్వివాహ ముల చేసికొనిన చెడిపెలకు (అసాధ్వులు) ఇహలోకసుఖమనగా దృష్ట ఫలముమాత్రము కలదు ధర్మశాస్త్రము ననుసరించనప్పుడు దృష్టఫ లము లేవా? యనిన మామతమునందు శాస్త్రోక్త మార్గము ననుసరిం చినవానికే ద్వివిధములుగాని శాస్త్రాతిక్రమణము చేసినవారికి యి హపరములు రెండును సున్న యనియే సిద్ధాంతము.

అసాధ్వులనగా నెవ్వరను ప్రశ్న పుట్టుచున్నయది. పరసుఖాపేక్ష లేని వారలనియర్థము.

ఈయసాధ్వీపునర్వివాహము లైనను పూర్వయుగములయందే గాని యిప్పటివర్ణశ్రేష్ఠులకు గూడదు అదియేలయనిన ఇదికలియుగమందు బొత్తిగా నిషిద్ధమైనట్టు ముందే వివరించి యున్నాడను.

గొల్ల మాదిగమాలవాండ్రలో నీయుగమున జరుగుచున్నవిగదా! యే శాస్త్రము వలననందురేమో వాండ్రు శాస్త్రబద్ధులుగాక దృష్టాదృ ష్టఫలాపేక్ష బొత్తిగా [illegible] వనకొనుచున్నారుగాని యది శాస్త్రీయ ముగాదు.

ఇకను ప్రతిపక్షులు గనపరచవలసిన రెండవయంశము.

స్త్రీపునర్వివాహము వలన దోషము లేదని కనపరచవలసి నందున నీ యంశమునకు ప్రతిపక్షులు ఇందువలన దోషము లేదని ప్రత్యక్షము గా చెప్పుశ్లోకములను గనపరచనలేదు కావున దీనికి నేను వ్రాయవలసి నదేమియు గనపట్టదు..

స్త్రీపునర్వివాహములు కులమును పోగొట్టదని ౬ నవరచవలసినది.
వశి: క్షేత్రజః క్షేత్రియా సోలాభే । పాపీయాన్ రిక్థమర్హతి । బహవశ్చేత్తు తద్యశా । స్వస్వోరిక్థస్య భాగినః

ఇందువలన ద్వాదశవిధపుత్రులలోను పౌనర్భవుడు కూడను త్రైయీవారు లేనపుడు దాయార్హుడగునని యున్నదిగనుకను

యాజ్ఞవల్క్యస్మృతి — పిండదానాంశహరః । పూర్వాభావే పరంపరః ।

పూర్వపువారు లేనపుడు తర్వాతివారు పిండప్రదానమునకు దాయమునకును అర్హులగుదురని యున్నదిగనుకను

కులముపోదని వారి తాత్పర్యమైయుండవచ్చును గాని పూర్వయుగములయందు యీపనులు భిన్నకులములయందలి స్త్రీలను వివాహము చేసికొనినవారియందు బిడ్డలనుగనినట్టా మెనా ఆట్టిపుత్రులు సమస్తము చేయుచు వేయున్నారు గాని యిందుమూలముచేత కులమువిచ్ఛి యున్నట్లెంచరాదు

౮ పునర్వివాహము కలియుగనిషిద్ధము కాదని ౯ నవరచ వలసినందునకు

వసిష్ఠస్మృతే ప్రవ్రజితే అనశ్లోకము పరాశరస్మృతియందున్నది గనుక కలియుగనిషిద్ధము కాదని ప్రతిపక్షులు తలచియుండవచ్చును గాని అంగుని షయమైయుండే వ్రాసియున్నది గావసిప్పట వివర్తించవలసిలేదు

౯ పునర్వివాహ మెప్పటికిని సదాచారమని ౯ నవరచవలసినందు వకు నారాయణాంశసంభూతుడయిన అర్జునుడు నాగకన్యక యయిన ఉలూపి విధవయని యెరిగి వివాహము చేసికొని నాడని యును

దిక్పాలకులను సహితము లెక్కచేయక పునివరం... దమయంతి ద్వితీయస్వయంవరముచాటగా రాజర్షియయిన ఋతుపర్ణుడు వచ్చినాడని యీ రెండుదాహరణములు సదాచారముమున్నదనినందు వదు ప్రతిపక్షులు గనప వచుచున్నారు అయినను వారు బ్రహ్మదేవుడు కుమార్తెని వివాహము చేసికొనినదియు యయాతిరాజు బ్రాహ్మణకన్యకయగు దేవయానను వివాహము చేసికొనినదియు ద్రౌపదియేకకాలమందైదుగురిని పెం

(శ్రీరామాయణంబువంటి) గ్రంథంబురచించినాడను దీనింబట్టి చదువుబుద్ధిమం
ఇందుగలతప్పులకు క్షమించి ఇందువ్రాసియున్న యంశములయం
దయంశమువలననైనను స్త్రీపునర్వివాహ నిషేధమునుగూర్చి దా
దనియుక్తియున్నట్లు రెండంబులకు బొడకట్టకేని ప్రసివత్తుం న
డంగీకరింపకమునపూర్వము నడిచినత్రోవనే నడచుటయుక్తము ఇ
టి విద్యావంతులలో నిజముగా గొందరు ప్రచ్ఛన్న బౌద్ధులు న
లోనే ప్రబలియున్నారు వారి రూపములు మాత్రముమన రూ
ముల వంటివేగాని మనంబులు మాత్రము వేరుగా నుండును
ట్టివారిమనంబులకు వారి ప్రవర్తనంబులే ద్యోతకంబులు హే
వాదసామర్థ్యముతల్లి, తోడబుట్టు, గురువుదైవము, మాలమాదిగ
ను భేదము లనులెక్కసేయదు చార్వాకవాదము పరోపకారవిషయం
మని చార్వాకునకే తెలియదు సుగతునినాడు ప్రవృద్ధమైన బౌద్ధమంతయు
నిప్పుడేమయినది ఎవనిమట్టునకు వాడు తానే బుద్ధిమంతు డనుకొను
చున్నవానికి రాదు సాధ్యమయినమట్టునకు భగవంతునిమీందభారముంచి
చి పూర్వాచారములననుసరించుచు వేదశాస్త్రములకు విరోధముగ
నుండునవి నాచారములుగా గైకొనక పరులదూషింపక తానుదూషింపబ
డనిర్మత్సరుడై నీతిగలిగి లోకనింద్యములు ప్రకృతముప్రశ్రేయములు గాద
చినదియు సమస్తలోకేశ్వరుండును సర్వాంతర్యామియు నగు శ్రీ
మన్నారాయణచరణంబులాశ్రయించుచు సదాశివుని సదా ధ్యానించుచు
స్వకృత్యము గృహస్థధర్మంబులనుండువారికి గొంగతోలు గొంతకల్గున
యూహింపను తాను సర్వోత్కృష్టుండననియు నిబుద్ధిగలవానివాదుచే
పొదుగని ... నకు దోచినదియు తనకు దోచకపోయెనుగదా? అయ్యో
నేమిచేతుననియు తనప్రాణమును తనయర్థములు లోకవిరుద్ధమైన
నకు దోచినపనియుం జేసినయోగనుడు ననియు రేయుంబగలు తుదలేసిన
తండ్రులుతల్లులు వారికావంత యాపత్తియుదీంనేతీరను కాబట్టి నావిజ్ఞాపన
మాలకించి ధీమంతులయిన వారిందుగలమంచి యంశముల నుపూర్చిచవలె
ను